TGTEL/25/A2649

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, ఫిబ్రవరి 5, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## జపాన్‌ను వణికిస్తున్న హిమపాతం



టోక్యో, ఫిబ్రవరి 4: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భీకర మంచు ఉత్తర జపాన్‌ను వణికిస్తున్నది. బుధవారం నాటికి జపాన్‌లోని 15 ప్రిఫెక్చర్లు (పరిపాలనా విభాగాలు) ప్రభావితమైనట్టు తెలిసింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 35 మంది ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇండ్ల వద్ద మంచును తొలగించే క్రమంలో ప్రమాదానికి గురై చాలామంది మరణించినట్టు వార్తలు వెలువడ్డాయి. ప్రభావిత ప్రాంతాల్లో ఇండ్ల నుంచి బయటకు వెళ్లలేక, విద్యుత్తు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. బుల్లెట్ రైళ్లు సహా చాలా రైలు మార్గాలు నడవటం లేదని ప్రభుత్వం తెలిపింది.

# మిత్ర ద్రోహి' కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావ్ అన్న రాహుల్ గాంధీ.

- మీరే దేశద్రోహులంటూ కేంద్రమంత్రి కౌంటర్
- పార్లమెంటు ఆవరణలో నిరసన తెలుపుతున్న సమయంలో అనూహ్య ఘటన
- ద్రోహి నడుచుకుంటూ వెళుతున్నాడని రాహుల్ గాంధీ వ్యాఖ్య
- మీరు దేశానికి ద్రోహం చేశారంటూ కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కౌంటర్
- రాహుల్ గాంధీతో కరచాలనానికి నిరాకరణ



2లో

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు...

- రాజ్యసభలో తొలిసారి ప్రసంగించిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- సినిమా ద్వారానే తాను పార్లమెంటుకు వచ్చానని వెల్లడి
- ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం అశాశ్వతమని వ్యాఖ్య
- ద్రావిడ నేతలు పెరియార్, అన్నాదురైలను గుర్తు చేసుకున్న కమల్
- ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో యువత ఎదగాలని పిలుపు



# వచ్చేది మా ప్రభుత్వమే.. వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం

## పోలీసుల సమక్షంలోనే యథేచ్ఛగా దాడుల పర్వం

- అంబటి, జోగి ఇళ్లపై విధ్వంసకాండ, నిప్పు పెట్టడం దారుణం
- పోలీసుల సమక్షంలోనే యథేచ్ఛగా దాడుల పర్వం
- ఇప్పుడు తప్పులు చేస్తున్న ఎవరినీ వదిలిపెట్టం
- అన్నీ విచారణ చేయిస్తాం.. కోర్టు బోను ఎక్కిస్తాం
- చంద్రబాబు లాంటి దిగజారిన నేత ప్రపంచంలోనే ఉండరు
- సీబీఐ సిట్ చార్జిషీట్‌లో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి పేర్లు లేవంటే క్లీన్ చిట్ ఇచ్చినట్లే కదా..
- గుంటూరులో అంబటి కుటుంబాన్ని పరామర్శించి భరోసానిచ్చిన వైఎస్ జగన్



గుంటూరు: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చంద్రబాబు జంగిల్ రాజ్‌ను నడుపుతూ ఒక భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న చంద్రబాబు ఆరోపణల్లో నిజం లేదని దేశంలోనే ప్రఖ్యాత ల్యాబ్‌లు ఎన్‌డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ నిర్ధారిస్తూ రిపోర్టులు ఇచ్చినా.. అదే విషయాన్ని సీబీఐ తన చార్జిషీట్‌లో పొందుపరిచినా.. పాపభీతి లేకుండా, తప్పు ఒప్పుకోకుండా చంద్రబాబు ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులకు లెంపలు వేసుకోవాల్సింది పోయి దీనిపై ప్రశ్నిస్తుంటే భౌతిక దాడులు, విధ్వంసం, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. గుంటూరులో టీడీపీ గూండాల చేతిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిని, కార్యాలయాన్ని బుధవారం వైఎస్ జగన్ పరిశీలించారు. అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం వైఎస్ జగన్ విలేకరులతో మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని ఎన్‌డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు, సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిన తరువాత చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తమ తప్పులకు లెంపలు వేసుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారిని, ప్రజలను క్షమాపణ

- మిగతా 2వ పేజీలో



# కేసీఆర్.. నువ్వెలా జాతిపిత అవుతావు?

- పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపాటు
- మొగుడు పెళ్లాం మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆగ్రహం
- బీఆర్ఎస్ నాయకులు దోపిడీదారులు అంటూ విమర్శలు

భార్యాభర్తలు మాట్లాడుకుంటే దొంగచాటుగా విన్న సన్నాసివి, నువ్వెలా జాతిపిత అవుతావు?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం జరిగిన 'ప్రజా పాలన ప్రగతిబాట' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.దకొంతమంది 'జాతిపిత'ను విచారిస్తారా అని అడుగుతున్నారని, అసలు "ఎవరికిరా నువ్వు జాతిపిత? నీ జాతికి నువ్వు పిత కావొచ్చు.. మాకు కాదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ మొత్తం కనుమరుగైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుంది. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతాడు. లులి, సన్నాసి, దొంగ అయిన నువ్వెలా జాతిపిత అవుతావు?" అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ.. "అన్నం తినేవాళ్లు ఎవరైనా భార్యాభర్తలు మాట్లాడుకుంటే వింటారా? సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముఖాలకు ముసుగులు తొడిగి పోలీసులు విచారణకు తీసుకురావాల్సింది" అని వ్యాఖ్యానించారు.

# మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు...

- వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశం
- ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- బీసీ హాస్టళ్లలో మార్చిలోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం
- 6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా (మైక్రో ఎంట్రప్రెన్యూర్లు), ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ



2లో



# న్యాయం ఏడుస్తోంది:

## సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ

- ఈసీపై సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- తన పిటిషన్ పై తానే వాదనలు వినిపించిన మమత
- ఈసీపై తీవ్ర విమర్శలు గుప్పించిన మమత



# తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

- ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని ఆరోపణ
- హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపడం లేదని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శలు

రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. మహబూబ్ నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపడం లేదని, ఆలయాల భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
గురువారం, ఫిబ్రవరి 5, 2026

# మిత్ర ద్రోహి' కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావ్ అన్న రాహుల్ గాంధీ..

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి, మాజీ కాంగ్రెస్ నేత రవ్‌నీత్ సింగ్ బిట్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్ ప్రాంగణంలో తనను 'దేశద్రోహి' అని సంబోధించిన రాహుల్, ఒక వీధి రౌడీలా ప్రవర్తించారని, తనపై భౌతిక దాడికి కూడా ప్రయత్నించారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటనతో పార్లమెంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బుధవారం పార్లమెంట్ ప్రధాన ద్వారం నుంచి వెళ్తున్న సమయంలో సస్పెండైన ఎంపీలతో కలిసి ఉన్న రాహుల్ గాంధీ, తనను చూసి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని రవ్‌నీత్ సింగ్ బిట్టు తెలిపారు. "అదిగో దేశద్రోహి వెళ్తున్నాడు. అతని ముఖం చూడండి" అంటూ రాహుల్ గట్టిగా అరిచారని చెప్పారు. అంతటితో ఆగకుండా, "హలో సోదరా, నా దేశద్రోహి మిత్రమా. కంగారు పడకు, నువ్వు మళ్లీ కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావులే" అని తనతో అన్నారని బిట్టు వివరించారు. రాహుల్ వ్యాఖ్యలకు తాను తీవ్రంగా ప్రతిస్పందించానని బిట్టు తెలిపారు. "రాహుల్ ఇంకా ఏదో సంస్థానానికి యువరాజుననే అపోహలో ఉన్నట్టున్నారు. నేను ఆయనతో కరచాలనం చేస్తానని అనుకున్నారు. కానీ నేను, 'రాహుల్ జీ, మీరే ఈ దేశానికి శత్రువు. మీరు సైనికులకు వ్యతిరేకి, పార్లమెంటులో ఎప్పుడూ వారికి వ్యతిరేకంగానే మాట్లాడతారు' అని స్పష్టంగా చెప్పాను" అని బిట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తనపై భౌతిక దాడికి యత్నించారని బిట్టు ఆరోపించారు. "నేను కరచాలనం చేసేందుకు నిరాకరించగానే, రాహుల్ నాపైకి దూసుకొచ్చారు. వెంటనే కేసీ వేణుగోపాల్ అడ్డుకుని ఆయన్ను వెనక్కి తీసుకెళ్లారు. వేణుగోపాల్ గనుక అడ్డుకోకపోయి ఉంటే, రాహుల్ నాపై దాడి చేసేవారే. ఒకవేళ దాడి చేసి ఉంటే, నేను కూడా ఊరుకునేవాడిని కాదు" అని బిట్టు హెచ్చరించారు. వీధి రౌడీలు కూడా చేయని పనిని రాహుల్ చేశారని ఆయన మండిపడ్డారు. గాంధీ కుటుంబంపై, కాంగ్రెస్ పార్టీపై కూడా బిట్టు తీవ్ర విమర్శలు చేశారు. "సిక్కుల హంతకులైన గాంధీ కుటుంబ వారసుడితో ఒక సర్దార్ ఎప్పటికీ చేయి కలపడు. కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది సిక్కులను చంపింది. గురుద్వారాలను ధ్వంసం చేసింది. వారు ఎప్పటికీ మాకు శత్రువులే" అని అన్నారు. తన తాత, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని, అయితే ఆయన కీర్తిని చూసి గాంధీ కుటుంబం ఓర్వలేకపోయిందని ఆరోపించారు. పీవీ నరసింహారావు ప్రధాని అయ్యాక గాంధీ కుటుంబ పాలన అంతమైందని, పరిస్థితులు మారాయని గుర్తుచేశారు. ఒక పార్లమెంటేరియన్ అయి ఉండి ఇలాంటి పదజాలం వాడటం, దాడికి యత్నించడం రాహుల్ గాంధీకి తగదని బిట్టు హితవు పలికారు. "ప్రస్తుతం నేను ఉన్న బీజేపీలో ప్రధాని మోదీ, అమిత్ షా నాకు ఎంతో గౌరవం ఇస్తున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు తావులేదు. ఈ ఘటన పార్లమెంట్ ఆవరణలో జరగడం వల్లే అసలు విషయం అందరికీ తెలిసింది" అని రవ్‌నీత్ సింగ్ బిట్టు వ్యాఖ్యానించారు.

# కేసీఆర్.. నువ్వెలా జాతిపిత అవుతావు?

తాము జాతిపిత అయితే కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, కేటీఆర్ జన్‌వాడ ఫామ్‌హౌస్, హరీశ్‌రావు మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లతో పాటు వేల కోట్ల ఆస్తులను తెలంగాణ ప్రజలకు రాసిస్తారా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కనీసం చిన్న పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

**స్థానిక నేతపై విమర్శలు, అభివృద్ధి పనులకు శ్రీకారం**

సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును 'నమ్మకద్రోహి', 'నక్క జిత్తుల వ్యక్తి' అని అభివర్ణించారు. "జానారెడ్డి చెప్పులు, నీళ్లసీసాలు మోసిన భాస్కర్‌రావు, ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తారా? గంగిరెద్దుల్లా ఓట్లు అడగడానికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మేము లక్షలాది కార్డులిచ్చి సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, రూ.500 బోనస్‌తో పాటు రుణమాఫీ చేశాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం" అని ప్రభుత్వ విజయాలను వివరించారు. ఓటు వేసే ముందు ఈ పథకాలన్నింటినీ గుర్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ శాఖ తన వద్దే ఉందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాలను అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు...

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (వీచీవీ) అధినేత కమల్ హాసన్ రాజ్యసభలో తన తొలి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. "వివిధ రంగాలకు చెందిన వారు తమ ప్రజల తరఫున మాట్లాడేందుకు ఈ సభలోకి ప్రవేశించడానికి అనేక ద్వారాలు తెరుచుకుంటాయి. నాకు మాత్రం సినిమా ద్వారా ఆ ద్వారం తెరుచుకుంది" అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు మద్దతిచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెరియార్, సి.ఎన్. అన్నాదురై, మహాత్మా గాంధీ వంటి మహనీయుల ప్రభావం తన ఆలోచనలు, రాజకీయాలపై ఉందని పేర్కొన్నారు. "మా భాష, సంస్కృతి, హక్కులపై ఎలాంటి దాడి జరిగినా ఎదుర్కోవాలని నేర్పిన సి.ఎన్. అన్నాదురై నాకు తమిళాన్ని పరిచయం చేశారు" అని కమల్ గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడుతూ, "ఈ ప్రజాస్వామ్య రథం భేదాభిప్రాయాలను అధిగమించి ముందుకు సాగాలి కానీ, ప్రజలను అణచివేయకూడదు. దానిని మేము అనుమతించం" అని హెచ్చరించారు. ప్రపంచ చరిత్రలో ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా నిలవలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అందుకు అతీతం కాదని స్పష్టం చేశారు. "పిల్లలు గమనిస్తున్నారు, జెన్-జీ తరం చూస్తోంది. ఎదుగుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో పాటు వారిని కూడా ఎదగనివ్వండి.

# వచ్చేది మా ప్రభుత్వమే.. వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



కోరాల్సిందిపోయి.. అంతా కూడబలుక్కుని మళ్లీ అవే అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. తప్పుడు సమాచారాలతో, కులమతాలను రెచ్చగొట్టే విధంగా, అబద్ధాలతో ఫ్లెక్సీలు పెడుతున్నారు. ఇదే చంద్రబాబు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరుతో ఎన్నికలప్పుడు బాండ్లు ఇచ్చి అబద్ధాలతో మోసగించారని మేం కూడా ఫ్లెక్సీలు పెడితే ఒప్పుకుంటారా ఇది హత్యాయత్నం కాదా..? కుట్రలో భాగం కాదా ఇవన్నీ పోలీసుల సమక్షంలోనే సాయంత్రం 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు జరిగాయి. పోలీసుల సమక్షంలోనే ఐదు కార్లు ధ్వంసం చేశారు. ఇల్లు, ఆఫీసు మొత్తం తగలబెట్టారు. ఇంట్లో అద్దాలు, సామగ్రిని, ఆఫీసులో ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఇంట్లో మహిళలు ఉన్నారని కూడా చూడకుండా లోపలికి వచ్చి ధ్వంసం చేశారు. ఇది హత్యాయత్నం కాదా..? పోలీసులు దగ్గరుండి మరీ ఈ కుట్రలో భాగం కాలేదా? పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఈ మాదిరిగా జరిగేదా? ఇక్కడి నుంచి డీజీపీ ఆఫీసు, ఎస్పీ ఆఫీసు కూతవేటు దూరంలోనే ఉన్నాయి. ఎంత మంది డీఎస్పీలు, సీఐలు లేరు..? మంగళగిరిలో పోలీసు బెటాలియన్ కూడా ఉంది. కనీసం ఫోన్ చేస్తే కూడా పోలీసులు స్పందించలేదు. మా పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ తదితరులు ఇంటెలిజెన్స్ డీజీ, ఎస్పీ, ఐజీ, ఇతర అధికారులు, చీఫ్ సెక్రటరీ ఆఫీసులకు ఫోన్లు చేస్తే స్పందించలేదు. మరి ఇది కుట్రలో భాగంగా కాదా? సాయంత్రం ఐదు గంటల నుంచి ఒంటి గంట దాకా విధ్వంసం చేశారు. ఇది ధర్మమేనా? న్యాయమేనా? ఇంతటితో ఆగకుండా ఆ రాత్రి రాంబాబు అన్నను అరెస్టు చేశారు. చంద్రబాబును తిట్టాడని కేసు పెట్టి అరెస్టు చేశారు. చంద్రబాబుని తిట్టినందుకు రాంబాబును అరెస్టు చేసినప్పుడు.. మరి రాంబాబు ఇంటికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను హత్య చేయాలని ప్రయత్నించి, ఐదు కార్లను ధ్వంసం చేసి, అద్దాలన్నీ పగలగొట్టి, ఆఫీసుకు నిప్పంటించడం అంతా ఎమ్మెల్యే, ఆమె భర్త సమక్షంలో జరిగితే వారిపైన ఏం యాక్షన్ తీసుకున్నారు? సింపుల్‌గా స్టేషన్ బెయిలిచ్చి పంపేశారు. అంబటి మీడియా సమక్షంలో వివరణ ఇచ్చారు. జరిగిన దానికి క్షమాపణ కూడా కోరారు. అయినా ఆయన ఇంటిపై దాడి చేశారు. అసలు మీరు మనుషులేనా? ఇది జంగిల్‌రాజ్ కాదా? రాంబాబును అక్రమంగా అరెస్టు చేయడమే కాదు.. అర్ధరాత్రి దాటిన తరువాత ఆయన్ను నల్లపాడు స్టేషన్‌లో ముగ్గురు సీఐలు దారుణంగా హింసించి వేధించారు. ఓ మాజీ మంత్రి పట్ల ఆ విధంగా వ్యవహరించడం, టార్చర్ చేయడం ఏం న్యాయం? మరి ఇది జంగిల్‌రాజ్ కాకపోతే మరేమిటి? మాజీ మంత్రి అంబటి రాంబాబు కాపు కులంలో ఒక టైగర్... విలువలున్న వ్యక్తి. అలాంటి వ్యక్తిని తప్పుడు కేసులో అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా నల్లపాడు సీఐ వంశీ, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు ఆయన్ను తీవ్రంగా దూషించి కొట్టారు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా? అని అనుమానం కలుగుతోంది. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు.

**జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు...!**

మరుసటి రోజు జోగి రమేష్ ఇంటిపై దాడి! అక్కడా మళ్లీ పోలీసుల సమక్షంలోనే. అక్కడ ఏకంగా పెట్రోల్ బాంబులు. బాటిళ్లలో పెట్రోల్ పోసి వాటిని ఇంట్లోకి విసిరారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఐదు గంటల వరకు విధ్వంసం సృష్టించారు. దాదాపు 300400 మంది పోగయ్యారు. వారంతా అక్కడికి వచ్చేటప్పుడు పోలీసులు అక్కడే ఉన్నారు. పోలీసుల సమక్షంలో అదంతా జరుగుతున్నా చూస్తుండిపోయారు. పోలీసుల సమక్షంలోనే జోగి రమేష్ ఇంటికి నిప్పంటించారు.

**పోలీసుల సమక్షంలోనే..**

అంతకు ముందు రోజు విడదల రజిని గుడిలో పూజ చేసుకుని వస్తుంటే ఆమెను అడ్డగించి తిట్టారు. దుర్భాషలాడుతూ పోలీసుల సమక్షంలోనే ఆమెపై దాడికి యత్నించారు. ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే.. తిరిగి ఆమె మీదే కేసు పెట్టారు. అది కూడా ఏమని? ఆమె గుడికి వెళ్లి వారందరిపై అటాక్ చేయడానికి ప్రయత్నం చేశారని! మాట్లాడటానికి హద్దూ పొద్దూ ఉండాలి! ఇది జంగిల్ రాజ్ కాదా? బొల్లా బ్రహ్మనాయుడు అన్న చేసిన పాపం ఏమిటి..? చంద్రబాబు, ఆయన కుమారుడు, పవన్ కళ్యాణ్‌కు జ్ఞానోదయం కలగాలని కోరుతూ పూజ చేయటానికి ఆయన గుడికి బయలుదేరారు.

# మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు...

(మొదటి పేజీ తరువాయి)



రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కులవృత్తుల వారికి ఆధునిక సాంకేతికతను అందించే లక్ష్యంతో 'ఆదరణ-3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లను పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడంపై సమీక్షలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ.60 కోట్ల సాస్కీ (ాూాఖ×) నిధులతో కొత్తగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హాస్టళ్లలో పారిశుధ్యం, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాబోధన వంటి అన్ని అంశాల్లోనూ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అనుసరించాలని సూచించారు. విద్యార్థుల విద్యాపరమైన పురోగతిని పర్యవేక్షించేందుకు వీలుగా అపార్ (ూాూా=) ఐడీలను నమోదు చేసి, అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న బీసీ భవనాల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో నడుస్తున్న 6 రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిళ్లను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారికి ప్రయోజనం చేకూరేలా పథకాలు రూపొందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో పోరాడారని అన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు చూస్తోందని అన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరగలేదని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని అన్నారు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ చెల్లించవలసి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,400 కోట్లకు పైగా కేటాయించామని, మూడు హైస్పీడ్ రైల్ రైళ్లను ఇచ్చామని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోందని అన్నారు.

# న్యాయం ఏడుస్తోంది: సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం (ఈసీఐ)పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) వోటర్ లిస్ట్‌పై సవాలు చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్ ముందు వాదనలు జరిగాయి. "న్యాయం తలుపుల వెనక ఏడుస్తోంది" అంటూ మమత గట్టిగా అరిచారు. తాను మాట్లాడేందు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని కోరగా సీజేఐ అంగీకరించారు. 15 నిమిషాల పాటు మాట్లాడే అవకాశం ఇచ్చారు. మమత తన వాదన మొదలు పెడుతూనే ఈసీఐపై మాటల దాడి చేశారు. ఆరు సార్లు లేఖలు రాశాను కానీ ఒక్క స్పందన రాలేదని, ఎక్కడా న్యాయం దొరకడం లేదని ఆరోపించారు. భాషా సమస్యలు, స్పెల్లింగ్ మిస్‌మ్యాచ్‌ల వల్ల మాత్రమే వోటర్లను తొలగించకూడదని వాదించారు. వివాహం తర్వాత ఇంటి పేరు మారిన మహిళల పేర్లను తొలగించారని తెలిపారు. ఆధార్‌ను ఆమోదించకపోవడం కోర్టు ఆదేశాల ఉల్లంఘన అని... ఇతర రాష్ట్రాల్లో డొమిసైల్, కుల సర్టిఫికెట్లు అంగీకరిస్తుంటే బెంగాల్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు 3 నెలల్లో ఎందుకు ఇంత హడావుడి? నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉంటే ఎందుకు బెంగాల్‌ను మాత్రమే ఎంచుకున్నారు? అని ప్రశ్నించారు. బూత్ లెవల్ ఆఫీసర్ల మరణాలకు ా×=తో సంబంధం ఉందని, హార్వెస్టింగ్ సీజన్‌లో 100 మందికి పైగా మరణాలు, హాస్పిటలైజేషన్లు జరిగాయని, అసోంలో ఎందుకు ఇలాంటివి లేవని విమర్శించారు. బెంగాల్‌ను "బుల్డోజ్" చేస్తున్నారని, ప్రజల హక్కులను కాపాడాలని ధర్మాసనాన్ని కోరుతున్నానని అన్నారు. జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, వీఎం పంచోలి బెంచ్ మమతా పిటిషన్ జెన్యూన్ అని అంగీకరించింది. నోటీసులు పంపేటప్పుడు అధికారులు కాస్త సెన్సిబుల్‌గా ఉండాలని ఈసీకి సూచించింది. అమర్త్యా సేన్, జాయ్ గోస్వామి, టీఎంసీ ఎంపీ దీపక్ అధికారి వంటి ప్రముఖులకు నోటీసులు పంపడం గురించి ఆందోళన వ్యక్తం చేసింది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు, మమత కోల్ కతాలోని జోగేశ్ చంద్ర చౌదరి కాలేజీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టులో సొంతంగా వాదనలు వినిపించడం ఇదే తొలిసారి.

# ఓసిల హక్కుల సాధనకు 23న ఓసిల మహా ధర్నాకు చలో ఢిల్లీ

## ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు

హైదరాబాద్ ; ఫిబ్రవరి 04;( వాయిస్ టూ డే): ఓసి ల హక్కుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23 న ఓసి జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసి ల మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. బుధవారం హిమాయత్ నగర్ వెలమ సంఘం కార్యాలయంలో ఓసి జేఏసీ రాష్ట్ర జిల్లా యువజన నాయకుల తో కలిసి ఈనెల 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓసి ల మహా ధర్నా విజయవంతం చేయాలని ఓసి జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రకుల పేద సామాజిక వర్గాలలోని పేద విద్యార్థినీ విద్యార్థులు , రైతులు , మహిళలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ విషయాల్లో జరుగుచున్న అన్యాయాన్ని పరిష్కరించుకునే దిశగా అన్ని వర్గాల ప్రజల పక్షాన దేశం నడి ఒడ్డున జరుగుచున్న ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ధర్నా నిరసన కార్యక్రమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలిగే విధంగా ఉంటుందని రామారావు తెలియజేశారు.



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతుల్లేని 5 ఏండ్ల కాలపరిమితి కలిగి ఉండాలని, ఈడబ్లూఎస్ అర్హతకు వార్షికాదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, ప్రస్తుతం 50 శాతం పెంచకుండా ఉన్న రిజర్వేషన్లలో ఓసి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్లూఎస్ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సంపూర్ణంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులు పండించిన పంటలకు రైతే ధర నిర్ణయించే భాగస్వామ్యం ఉండే చట్టం తేవాలని, రైతులకు రైతు భీమా వర్తించే పరిమితిని 70 సంవత్సరాలకు పెంచాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. యువజన విభాగం కన్వీనర్ రాష్ట్ర కనపర్తి సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గూడూరి చైతన్య రెడ్డి,పొలసాని అనిరుధ్ రావు, మాధవరం పవన్ రావు, పల్తినేని నవనీత్ రావు ,బచ్చు రాజేశ్వర్, భరత్ కుమార్ లతో పాటు వివిధ జిల్లాల విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణలో విద్యార్థుల కులాల వారీగా డేటా సేకరణకు వేగం

### – బీసీ కమిషన్ ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4: వాయిస్ టుడే: రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సమాచారాన్ని కులాల వారీగా సేకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల (బీసీ) కమిషన్ సూచించింది. ఈ మేరకు బుధవారం బీసీ కమిషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఛైర్మన్ జి. నిరంజన్ సభ్యులతో కలిసి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డా. ఇ. నవీన్ నికోలస్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రొ. శ్రీరామ్ వెంకటేష్, కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. నాగార్జున రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తదితర అధికారులతో సవివరంగా చర్చించారు.

రాష్ట్రంలో విద్యార్థుల డేటా సేకరణలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నదని కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం త్వరగా సేకరించి కమిషన్‌కు అందించాలని అధికారులను కోరింది. ఈ డేటా ఆధారంగా బీసీ విద్యార్థుల్లో ఏ కులం, ఏ వర్గానికి చెందిన వారు విద్యకు దూరంగా ఉన్నారో గుర్తించి, వారికి ప్రోత్సాహక చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని సమావేశంలో వివరించారు.

సమావేశానికి హాజరైన అధికారులు సమాచార సేకరణను తక్షణమే ప్రారంభించి, ఈ ఏడాది మార్చి లోపల పూర్తి వివరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఈ సంవత్సరం నుంచే అడ్మిషన్ ప్రక్రియలోనూ, రాబోయే విద్యా సంవత్సరం ప్రవేశ పరీక్షల్లోనూ కుల సంబంధిత సమాచారాన్ని సేకరించనున్నట్లు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, అసిస్టెంట్ సెక్రటరీ కె. మనోహర్ రావు, ప్రత్యేక అధికారి ఎన్. సునీత, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్, రీసెర్చ్ ఆఫీసర్ జి. లక్ష్మీనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.



## అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారనికి వచ్చిన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మంత్రి వర్యులకు ఘన స్వాగతం పలికారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో వీధులు మార్మోగిపోయాయి. ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతు కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి వెనుకబడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చాయని, దీనిని కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, అలియాబాద్,మూడు చింతలపల్లి ఎల్లంపేట్, మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి -- ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమని అన్నారు. అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, నిజమైన అభివృద్ధి పాలనకు నాంది పలకాలని కార్యకర్తలకు మంత్రి వర్యులు గట్టి పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, అలియాబాద్ చైర్మన్ అభ్యర్థి శిరీష కృష్ణారెడ్డి భారీ మెజారిటీ గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని తెలిపారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అలియబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ జంగయ్య యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్ ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



## కుత్బుల్లాపూర్ గ్రామంలో ఘనంగా శ్రీ వేణుగోపాల్ స్వామి బ్రహ్మోత్సవాలు

### పాల్గొన్న ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ గ్రామంలో సుమారు 150 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, సామాజిక కార్యకర్త ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ గ్రామం హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని, తరతరాలుగా ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రంగా ఉన్న ఈ ఆలయం గ్రామ గౌరవాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. ఇలాంటి బ్రహ్మోత్సవాలు యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే కాకుండా, హిందూ సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని వారు అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్త కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### మంజుల రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే): చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి బుధవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శంకర్ నగర్, సత్య ఎన్‌క్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అక్కడ జరుగుతున్న డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పనుల అమలులో ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పనిలోనూ కచ్చితమైన నాణ్యత పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. నాణ్యత పాటించకుండా పనుల్లో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, గడువులోగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా...

### ఏలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురండి: పల్లపు సురేందర్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే): ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని, నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ అన్నారు. నల్లగండ్ల డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్, గుల్మొహర్ పార్క్ మరియు గోపనపల్లి తండా వంటి ప్రాంతాల్లో పల్లపు సురేందర్ కొద్ది రోజులుగా పర్యటిస్తూ, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. రోడ్లు, మౌలిక వసతులు, చౌక దుకాణాల ఇబ్బందులు, తాగునీటి సమస్య, పెన్షన్లకు సంబంధించిన సమస్యలు ప్రధానంగా ప్రజలు సురేంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నల్లగండ్ల డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, నిత్యం ప్రజల వెంట ఉంటూ సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపడతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. గోపనపల్లి తండా ప్రాంత ప్రజలు సురేందర్ తన సొంత ఖర్చుతో రోడ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ తమ ప్రాంతానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘనంగా సత్కరించి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## క్యాటరింగ్ కార్మికునికి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడమేస్త్రి నగర్ గాజులరామారం నివాసి విట్టల్ అనే కార్మికుడు క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ దగ్గర గత కొన్ని నెలలుగా పని చేస్తున్నా విట్టల్ కి.. రావలసిన 30000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, విట్టల్ పట్ల క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ నిర్లక్ష్యం వహిస్తూ విట్టల్ కి ఇవ్వాల్సిన 30000/- వేల రూపాయలు ఇవ్వకుండా ఏదో ఒకటి చెప్పి పంపించేవాడు క్యాటరింగ్ లో పనిచేస్తున్న విట్టల్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని రెస్టారెంట్లలో పనిచేసే క్యాటరింగ్ మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి విట్టల్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన క్యాటరింగ్ ఓనర్, దేవేందర్ దగ్గరికి వెళ్లి క్యాటరింగ్ లో పనిచేసిన విట్టల్ కి మొత్తం 30000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, విట్టల్ కి ఇప్పించడం జరిగింది... విట్టల్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 4 ఫిబ్రవరి (వాయిస్ టుడే): సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడ అంబేద్కర్ నగర్ లో 80 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మరియు స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ స్థానిక బస్తీ వాసులు కాలనీ వాసులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్లే నవీన్ యాదవ్ మాట్లాడుతూ సోమాజిగూడ డివిజన్ లో ఎల్లారెడ్డి గూడ శ్రీనగర్ కాలనీ మరియు చుట్టు పక్కల ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనాక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 12కోట్ల రూపాయల నిధులతో సి సి రోడ్స్ డ్రైనేజ్ లైన్స్ డ్రింకింగ్ వాటర్ లైన్స్ పార్క్ల సుందరీకరణ జి ఎచ్ ఎమ్ సి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణము మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది... అదే విధంగా నియోజకవర్గంలో కూడా అభివృద్ధి పనులు షరా వేగంగా జరుగుతున్నాయి ఈ పనులకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి +ఎవీజ వాటర్ వర్క్స్ వారికి స్తానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ గారి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోశ్రీ: గణేష్.. విజయ్ యాదవ్.. హరి.. బాషా.. చిన్న గని.. మజీద్.. నజీబ్..విజయ్ యాదవ్.. నజీబ్...సాయికిరణ్....కాలోని వాసులు.. ఐ. నర్సింహా రావు.. శ్యామ్ ప్రసాద్.. శ్రీధర్.. అజయ్ తదితరులు పాల్గున్నారు




## లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్లే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 4 ఫిబ్రవరి (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ హాబిబ్ ఫాతిమా నగర్ ఫంక్షన్ హాల్ లో.. కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను అందజేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మరియు కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి.... ఈ సందర్భంగా 48 కళ్యాణ లక్ష్మి మరియు 85 షాది ముబారక్ మొత్తము 138 చెక్కులు..1 కోటి 38 లక్షలులి విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు...ఈ పథకాల ద్వారా తల్లిదండ్రులపై ఉన్న భారాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భవాని శంకర్ తహశీల్దార్ ప్రేమాకుమార్ డెప్యూటీ తహశిల్దార్ లక్ష్మణ్ ఆర్ ఐ రాజిరెడ్డి ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బూరిగారి విజయలక్ష్మీ వెంకట్ రెడ్డి గెలుపు లక్ష్యంగా గడపగడప ప్రచారం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 16వ వార్డు అభ్యర్థి బూరిగారి విజయలక్ష్మీ వెంకట్ రెడ్డి గెలుపు లక్ష్యంగా గడపగడప ప్రచారంలో కరపత్రాలను అందజేసిన మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఏరోళ్ళ శ్రీనివాస్ ,పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా 16 వ వార్డు అభ్యర్థి బూరిగారి విజయలక్ష్మీ వెంకట్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడప గడప ప్రచారం చేసి బిఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## యాదాద్రి కొత్త గుండ్లపల్లి దుర్గమ్మ బోనాలు సందడి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి గ్రామంలో రంగ రంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బీసీ కాలనీ న్యూ గుండ్ల పల్లి పాత గుండ్లపల్లి ప్రశాంత్ నగర్. శ్రీరామ్ నగర్. పట్టణంలోని పలువురు ఉదయం పోచమ్మ బోనాలు. రాత్రి 12 తర్వాత దుర్గమ్మ బోనాలు జరుపుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు పూలు పండ్లతో పసుపు కుంకుమలు ఓడి బియ్యం. ఊరంతా వేప కొమ్మలతో డప్పు సప్పులతో పోతరాజులతో అమ్మవారి ఆలయానికి బోనాలతో వెళ్లి కోరిన కోరికలు తీర్చే అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

## గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయం

### మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గడ్డపోతారం ఇంచార్జి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గడ్డపోతారం మున్సిపాలిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం భాగంగా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ కాజిపల్లి 5 మరియు 6 వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గద్దె సుష్మా మరియు గండి స్వప్న మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



## అభివృద్ధి..సంక్షేమం..మా తొలి ప్రాధాన్యత

**పటాన్చెరు డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఒక కోటి ఇరవై ఒక్క లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

పటాన్చెరు : అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తూ.. ప్రతి ఒక్కరిని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీ, ఎంజీ రోడ్డు, నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీలలో ఒక కోటి 21 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు. వరద నీటి తరలింపు డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, యుజిడీలు, పార్కులతోపాటు కమ్యూనిటీ హాళ్లు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మియాపూర్ డివిజన్‌లో దోమమల నివారణకు ఫాగింగ్ మిషన్‌తో చర్యలు

### అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభూ సేవలు అభినందనీయం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) : ప్రజల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభూ అన్నారు. ప్రజల ఆరోగ్య దృశ్య మియాపూర్ 240 డివిజన్ పరిధిలోని డికే ఎంక్లేవ్, స్టాలిన్ నగర్, సాయిరాం నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ యంత్రంతో విస్తృత చర్యలు నిర్వహించారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభూ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, నిత్యం ప్రజల వెంట ఉంటూ సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అధికారులు మరియు అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో సమస్యలు పరిష్కారమయ్యే దిశగా నిరంతరం కృషి చేస్తానని ఆయన ప్రజలకు ప్రజలకు హామీ ఇచ్చారు. కాలనీలలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య భద్రత కోసం అట్టేపల్లి రామ ప్రభు చేస్తున్న స్వచ్ఛంద సేవలను ఆయా కాలనీలా ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, వినోద్, కృష్ణ, సాయి గౌడ్, రఘు, రాజు, శ్రీను, గిరి, నవీన్ రెడ్డి, బాలమణి, శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, చిన్నమ్మ, కళ్యాణ్, దామోదర్, రఘు, చర్నేష్, సత్యసాయి, ప్రవీణ్, ప్రశాంత్, సుబ్బారావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## టీటీపీఏ ఆధ్వర్యంలో దుబాయ్ టూర్

### - టీటీపీఏ రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్ రెడ్డి

హైదరాబాద్ : ఫిబ్రవరి 04 ( వాయిస్ టుడే ): తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్(టీటీపీఏ) నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన దుబాయ్ టూర్ విజయవంతంగా ముగిసి బుధవారం హైదరాబాద్ చేరుకున్నట్లు టీటీపీఏ రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానం పెంపొందించుకునేందుకు ఇలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతీ యేటా లాగే నిత్యం పని వత్తిడి నుంచి బయట పడేందుకు 5 రోజుల ఈ టూర్ లో 45 మంది కుటుంబ సభ్యులతో వెళ్లినట్లు తెలిపారు. గతంలో శ్రీలంక, బుటాన్, బాలి తదితర దేశాల్లో టూర్లు నిర్వహించినట్లు తెలిపారు. స్టడీ టూర్లే కాకుండా ఆహ్లాదాన్ని పంచే విహార యాత్రలు ఎంతో ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీపీఏ ఉపాధ్యక్షులు హుస్సేన్ వలీ, కార్యదర్శి బి.రమేష్, కోశాధికారి రామారావు, సంయుక్త కార్యదర్శిలు బాగుల శ్రీనివాస్, జి.రమేష్, కార్యవర్గ సభ్యులు ఎజాజ్, కల్చరల్ కమిటీ చైర్మన్ పి.దుర్గా ప్రసాద్, సీనియర్ సభ్యులు టీ.వీ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే సీఎం కప్ లక్ష్యం

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడలు**



పటాన్చెరు : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో గల పాఠశాలల స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి.. వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ 2025-2026 పటాన్చెరు నియోజకవర్గస్థాయి క్రీడలను క్రీడాజ్యోతి వెలిగించి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తూ వారు అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నానని తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి సంవత్సరం వివిధ క్రీడా అంశాలలో మైత్రి మైదానం వేదికగా జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు.. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని మండల స్థాయి క్రీడల్లో ఎంపికైన 400 మంది విద్యార్థులు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సిఐ వినాయక రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు నాయక్, రాములు, సుధాకర్, విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కార్ గుర్తుకు ఓటు

### బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి: మాద్రి ప్రిథ్వీరాజ్

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారంలో బీఆర్ఎస్ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్ నాగులమ్మ దేవాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో 23వ వార్డు అభ్యర్థి గాయత్రి పాండు, 24వ వార్డు అభ్యర్థి పెలిమెలి లత వెంకట్ ముదిరాజ్, 25వ వార్డు అభ్యర్థి జంగంపేట్ సాయిబాబా ముదిరాజ్ తొ కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల రంగాల్లో చారిత్రాత్మక అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని పాలన సాగించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, పార్టీ విజయదిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడీల కుమార్ గౌడ్, సుధీర్ రెడ్డి, మన్నే రాజు,సత్యనారాయణ, నవీన్ గౌడ్, శ్రీనివాస్,మధు, శివ గౌడ్తో మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# వైభవంగా మూసాపేట భాష్యం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**-- జెడ్ఈవో శిరీష, ప్రిన్సిపాల్ మౌనిక...**

**-- డిడిజిఐ రాజశేఖర్, ప్రముఖ సినీ నటి పూనమ్ కౌర్ హాజరయ్యారు**

కూకట్ పల్లి ; ఫిబ్రవరి4(వాయిస్ టుడే)బీ హైదరాబాద్ నగర పరిధిలోని భాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో భాష్యం స్కూల్స్ జోన్--1, ఎస్ఆర్ నగర్ బ్రాంచ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జెడ్ఈవో శిరీష, ప్రిన్సిపాల్ మౌనిక ముఖ్యంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డిడిజిఐ రాజశేఖర్, ప్రముఖ సినీ నటి పూనమ్ కౌర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మేరకు విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహద పడతా యని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెడ్ఈవో శిరీష మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని, వారి సహకారం వల్లే ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు, నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మూసాపేట్‌లో బాబు జగ్జీవన్ రామ్ బస్తీలో అభివృద్ధికి శ్రీకారం

**- రూ.16.50 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు ప్రారంభం**

**- కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్**



కూకట్ పల్లి; ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ బస్తీలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. ఈ నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ తమ కార్పొరేటర్ నిధుల నుంచి రూ.16.50 లక్షలు కేటాయించి, నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేందర్ మాట్లాడుతూ "బాబు జగ్జీవన్ రామ్ బస్తీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో బురద, గుంతల కారణంగా రాకపోకలు అతి కష్టంగా మారేవి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణానికి కార్పొరేటర్ నిధులను కేటాయించాను. అభివృద్ధే మా లక్ష్యం -- ప్రజల సంక్షేమమే మా ధ్యేయం. రోడ్డు పనులు పూర్తయితే బస్తీ రూపురేఖలే మారిపోతాయని అన్నారు. అలాగే భవిష్యత్తులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల కోసం వచ్చే ప్రతి రూపాయి ప్రజలకే ఉపయోగపడేలా ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ తమ సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన కార్పొరేటర్ మహేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు పనుల వల్ల తమ ప్రాంతానికి మంచి గుర్తింపు వస్తుందని, రాకపోకలు మరింత సులభమవుతాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమం మూసాపేట్ ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధికి నిదర్శనంగా నిలిచిందని, ప్రజలలో కొత్త ఉత్సాహం నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శైలేష్, ఐలయ్య, డి. శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ వినాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి కృష్ణ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు అజయ్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు జానకి, రాజేశ్వరి, బాలమణి, కళ్యాణి, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సంతోష్, తో పాటు పలువురు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్లు తప్ప, ఉద్యోగాల నోటిఫికేషన్లు ఏవి

**రాజకీయ నిరుద్యోగులపై ఉన్న ప్రేమ, నిరుద్యోగ విద్యార్థులపై ఏది...**

**హలో నిరుద్యోగి చలో ఇందిరాపార్క్ ధర్నాలో వక్తలు...**




సికింద్రాబాద్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ తప్ప ఉద్యోగాల నోటిఫికేషన్ లు లేవని, రాజకీయ నిరుద్యోగులపై ఉన్న ప్రేమ నిరుద్యోగ విద్యార్థులపై లేదని నిరుద్యోగ జేఏసీ తలపెట్టిన ధర్నా లో పలువురు వక్తలు అన్నారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద ఉద్యోగ నోటిఫికేషన్ ల సాధనకై హలో నిరుద్యోగి చలో ఇందిరాపార్క్ పేరిట మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ విట్టల్, నాయకుల అశోక్ ,బిసి జేఏసి వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిరుద్యోగం పెరగడానికి కారణం నోటిఫికేషన్లు లేకపోవడమే అన్నారు. గత ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వం వరకు నిరుద్యోగుల మీద కక్ష కట్టి నోటిఫికేషన్లు వేయడం లేదని ఆరోపించారు. ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఎన్నికలకు ఎటువంటి లోకా లేకుండా నోటిఫికేషన్లు వేస్తున్నారు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెయ్యాలంటే సంకోచిస్తున్నారన్నారు. రాజకీయ నిరుద్యోగులపై ఉన్న ప్రేమ నిరుద్యోగ విద్యార్థులపై ఎందుకు కరువైందని ప్రశ్నించారు.మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అంటే నిరుద్యోగుల జీవితాల్లో మార్పు వస్తదని నమ్మి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్ వన్,గ్రూప్ టూ, గ్రూప్ త్రీ ,డీఎస్సీ మరియు ఇంజనీర్ తదితర పోస్టులలో భర్తీ చేయడానికి నోటిఫికేషన్ లు విడుదల చేయకపోవడం చాలా అన్యాయం అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరం లోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ జాబ్ క్యాలెండర్ ను విడుదల జేస్తామని విద్యార్థి నిరుద్యోగులకు మాట ఇచ్చి ఇప్పుడు తీరా అధికారంలో వచ్చిన తర్వాత తాము ఇచ్చిన హామీలను విస్మరించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఒకవైపు రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యమిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాజకీయ నిరుద్యోగులకు స్తానిక ఫ్టన్నికలు, ఉప ఎన్నికలు అంటు వారికి రాజకీయ పదవులు కట్ట బెట్టడానికి ఎన్నికల నోటిఫికేషన్ లు విడుదల చేస్తుందని హేద్దేవా చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తక్షణమే ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేదంటే రాష్ట్ర పర్యటన కు వచ్చే రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ధర్నాలో నిరుద్యోగ జేఏసీ నాయకులు ఇంద్ర నాయక్ , కుమార్ నాయక్ ,మేరుగ రవి , శంకర నాయక్ , సోమేష్, వెంకటేష్, బాలకోటి, జనార్ధన్, దామోదర్ , విక్రమ్, లక్ష్మణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్.డీ



పటాన్ చెరు : ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్-ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్-ఆధారిత, అల్ట్రాసౌండ్-ప్రతిస్పందించే నానోబబుల్లను అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్-సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు. డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కూకట్ పల్లి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సంచలన దాడులు



కూకట్ పల్లి; ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): గ్రేటర్ హైదరాబాద్ కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో జీహెచ్ఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (SE) చిన్నారెడ్డి, ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.15 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల క్లియరెన్స్ కోసం ఈ భారీ మొత్తాన్ని లంచంగా డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ముందస్తు సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు, పక్కా ప్రణాళికతో ఉచ్చు బిగించి అధికారిని పట్టుకున్నారు. ఈ ఘటనతో కూకట్ పల్లి జీహెచ్ఎంసీ జోన్‌లో తీవ్ర కలకలం నెలకొంది. కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, మరింత లోతైన విచారణ చేపట్టినట్లు సమాచారం.

## జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అంబర్పేట్ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఏ యశ్వంత్



హైదరాబాద్ ; ఫిబ్రవరి 04;( వాయిస్ టూ డే): భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ మొదటిసారి హైదరాబాద్ రావడంతో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి యువమోర్చా ప్రధాన కార్యదర్శి అంబర్పేట్ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఏ యశ్వంత్ ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసారు.

## న్యాయవాది స్వప్న హత్య కేసులో దుండగులకు కఠిన శిక్ష విధించాలి

**- న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి**

**- న్యాయవాద సంఘాల డిమాండ్**

హైదరాబాద్ ; ఫిబ్రవరి 4(వాయిస్ టుడే): మహిళ న్యాయవాది స్వప్నను అతి కిరాతకంగా హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి, కఠినమైన శిక్ష విధించాలని న్యాయవాద సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల నడిరోడ్డుపై న్యాయవాదిపై దాడి చేసి ప్రాణాలు తీసిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాద వర్గాల్లో తీవ్ర ఆందోళన, ఆగ్రహాన్ని రేకెత్తించిందన్నారు. తెలంగాణ పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్, మేడ్చల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బర్మా చక్రపాణి, సామాజిక న్యాయ గ్రామీణ అభివృద్ధి న్యాయవాదుల సంఘం కార్యదర్శి జి. రఘురాం, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాసెట్టి కార్తీక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులపై వరుసగా దాడులు జరుగుతున్నా, ప్రభుత్వం ఇప్పటికీ న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకు రాకపోవడం అత్యంత విచారకరమని అన్నారు. న్యాయవృత్తి నిర్వహణలో భాగంగా ప్రజలకు న్యాయం అందిస్తున్న న్యాయవాదులకు రక్షణ లేకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారు డిమాండ్ చేశారు.శఈ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించాలని తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపునిచ్చిందని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రాణం తీసిన మార్ఫింగ్ ఫొటోలు మనోవేదనతో వ్యక్తి ఆత్మహత్య...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ఫొటోలు మార్ఫింగ్ చేసి వేధించడంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్ లోని రాంనగర్ డివిజన్ చిక్కడపల్లి పీఎస్ పరిధిలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్లో నివాసం ఉంటున్న ప్రేమ్కుమార్ (36) ఇటీవలే తన భార్య నాగమణితో కలిసి మేడారం జాతరకు వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు అతడి ఫోన్కు మార్ఫింగ్ చేసిన తన న్యూడ్ ఫొటోలు, వీడియోలు పంపారు. ఆపై రూ. 3 వేలు లోన్ కట్టాలని లేదంటే ఫ్యామిలీ అందరి న్యూడ్ ఫొటోలు, వీడియోలు పంపిస్తామని బెదిరించారు. ఇదే విషయం భార్యకు చెప్పగా సంబంధం లేని వ్యక్తులకు డబ్బులు చెల్లిస్తే మళ్లీ పదే పదే అడుగుతారని పోలీ సులకు ఫిర్యాదు చేద్దామని చెప్పింది. బంధువులు అతడికి సర్ది చెప్పి ధైర్యంగా ఉండాలన్నారు. అయితే ఇంతలోనే తీవ్ర మనోవేదనకు గురైన ప్రేమ్కుమార్ ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## మాణికేశ్వరి నగర్‌లో సామాజిక న్యాయంపై అవగాహన

సికింద్రాబాద్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మణికేశ్వర్ నగర్ అంగన్‌వాడీ సెంటర్, సీతాఫలమండి సెక్టర్, సికింద్రాబాద్ ప్రాజెక్ట్ లో సామాజిక న్యాయం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ డా. స్వప్న, డిహెచ్‌ఈడబ్ల్యూ ఝాన్సీ రాణి, ఎఫ్ఫత్ లు హాజరై మాట్లాడారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని. పేదరికం, నిరుద్యోగం, లింగ వివక్ష, మానవ హక్కుల ఉల్లంఘన వంటి సమస్యలను పరిష్కరించడం, సమాజంలో సమానత్వం, న్యాయం, మానవ గౌరవాన్ని ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే సమస్యల గూర్చి అవగాహన కల్పించారు. గృహ హింస చట్టం, సాఖీ సెంటర్ ద్వారా అందించే సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జాహ్నవి, అంగన్‌వాడీ టీచర్లు, బస్తీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ పరిధిలో అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలి

### అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): సీతాఫలమండీ లో నిర్మిస్తున్న కుట్టి వెల్లోడీ ప్రభుత్వ ఆసుపత్రి నీ సికింద్రాబాద్ పరిధిలో అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిగా తేర్చిదిద్దాలి రూ.12 కోట్ల ఖర్చుతో వంద పడకల సామర్థ్యం తో నిర్మిస్తున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన సీతాఫలమండీ లో జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణం పనులను తనిఖీ చేశారు. అదే విధంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రోగులకు మంచి సేవలు అందించేలా అసుపత్రిని తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సామాల హేమ, కంది శైలజ, సమన్వయకర్త రాజా సుందర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన శ్రీహరి రావు 15 వవార్డ్

నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ 15 వ వార్డు అభ్యర్థి అంబాజీ రాతోడ్ ను ఈద్ గం ప్రాంతం లోని కాలనీ లో నిర్మల్ కాంగ్రెస్ ఇంచార్జి శ్రీహరి రావ్ కలిసి ప్రచార సరళిని, ఓటర్ల స్పందన, తీరుతేన్నులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రజా సహకారం తో, ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి అంబాజీ ని కుచాడి శ్రీహరి రావ్ అభినందించారు.. ప్రతి ఓటరును కలిసి ఓటును అభ్యర్థించాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ ఎర్రవోతు రాజేందర్,పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ నాయకులు కొట్టె శేఖర్, బురాజ్, పుదరి శివ, ఆకుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## భైంసా మండలం కుంసర గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

### ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 4: భైంసా మండలంలోని కుంసర గ్రామంలో మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి వీ+బీ=జు+టా ద్వారా మంజూరైన రూ.10 లక్షల నిధులతో భూమి పూజ కార్యక్రమాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా రంగం మరియు మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.అలాగే కుంసర గ్రామం నుండి భైంసాకు వెళ్లే రోడ్డు మరియు బ్రిడ్జి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఆలయాల పనులు అభివృద్ధి చేపడతానని, గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ మరణశాసనం కాదు: మెగాస్టార్ చిరంజీవి





### కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం...

### వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ వ్యాధులు..

### ముందస్తు గుర్తింపుతోనే నివారణ సాధ్యం...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): క్యాన్సర్ వ్యాధి అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదనీ, అది మన జీవన విధానంలో మనతోనే మొదలవుతుందనీ ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషన్, మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఈ మేరకు బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చిరంజీవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ అనగానే అంతా జీవితం ముగిసినట్లే అనుకుంటున్నారనీ, కానీ ఇక్కడ ఇంత మంది క్యాన్సర్ వ్యాధిని జయించిన వారి చూస్తుంటే డాక్టర్లు ఎంతో కష్టపడుతున్నారో అర్థమవుతుందన్నారు. మన జీవనశైలి అధారంగానే మనకు వ్యాధులు వస్తుంటాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ అనేది మనకు మరణశాసనం కాదు ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్ ని కూడా జయించి సాధారణ జీవితాన్ని అస్వాధించవచ్చున్నారు. ఇక్కడ ఎంతో మంది చిన్నారులను కూడా చూస్తున్నాం. వారు కూడా క్యాన్సర్ బారిన పడ్డారంటే ఎంతో బాధగా ఉందన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని, ఆయా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులు సంప్రదించాలని సూచించారు.

అనంతరం కార్యక్రమ నిర్వహాకులు సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డా. ముధు దేవరశెట్టి మాట్లాడుతూ గతంలో 40, 50 సంవత్సరాల పైబడిన వారికే క్యాన్సర్ వ్యాధి వచ్చేది కానీ ఇప్పుడు వయసు తో సంబంధం లేకుండా చిన్న వయసుల వారు అంటే 5, 10 ఏళ్ల పిల్లలు కూడా క్యాన్సర్ బారీన పడుతున్నారనీ, దీనికి కారణం జన్యుపరమైన లోపాలు, వంశపారంపర్యం, రేడియేషన్, రసాయణ పదార్థాలు, ఎరువులు వాడకం, మద్యం, ధూమపానం, ఒత్తిడికి గురై డయాబెటిస్ ఇలా చాలా రకాల కారణాలు ఉన్నాయన్నారు. కానీ ప్రజల్లో అవగాన తక్కువ ఉండడంతో క్యాన్సర్ చివరి దశల్లో డాక్టర్ల దగ్గరకి వస్తున్నారనీ, అవగాహన అనేది చాలా కీలకమని, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం కిమ్స్ హాస్పిటల్స్ లో క్యాన్సర్ ఫైట్ సపోర్ట్ గ్రూప్ ని ఏర్పాటు చేశాం, దీని ముఖ్య ఉద్దేశ్యం చికిత్స పొందిన అనంతరం సాధారణ జీవితం గడుపుతున్న రోగులు ఏకమై ముందుకు వచ్చి, క్యాన్సర్ పూర్తిగా నయం అయ్యే వ్యాధేనని, చికిత్స పట్ల భయం అవసరం లేదన్న సందేశాన్ని సమాజానికి చాటి చెప్పాలన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం అనేక రకాలైన అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. చికిత్స చేయించుకున్న తర్వాత కూడా ఎక్కువకాలం బ్రతికే అవకాశం ఉందన్నారు. సమాజంలోకి ఈ విషయం వెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో క్యాన్సర్ ను జయించిన వారు తమ అనుభవాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు, మెడికల్ ఆంకాలజిస్ట్ డా. నరేందర్ కుమార్ తోట మరియు క్యాన్సర్ చికిత్స పొందిన మరియు పొందుతున్న వారు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



కొత్తగూడెం: కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్‌గా అవతరించిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాయని, అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఇంతకుముందు కూడా ఈ మునిసిపాలిటీ ఛైర్‌పర్సన్ తమ పార్టీకి చెందినవారేనని గుర్తు చేశారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ధర్మం-అధర్మానికి జరుగుతున్న పోరులో తప్పకుండా ధర్మమే గెలుస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, దీంతో బడుగు బలహీన వర్గాల వారంతా కాంగ్రెస్ పాలకులపై మండిపడుతున్నారని చెప్పారు.

వృద్ధులు, దివ్యాంగుల పింఛన్లు పెంచలేదని, రైతుబంధు సక్రమంగా ఇవ్వట్లేదని, నిరుద్యోగ యువతకు, కౌలు రైతులకు చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు దిగారని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు ఆయన కుటుంబ సభ్యులకు వరుసగా నోటీసులు ఇచ్చి "డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును చూసి తాము నష్టపోయిందేమిటో ప్రజలు బాగా అర్థం చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెంతో పాటు ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల్లో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగుతోందని, అన్ని చోట్లా గులాబీ జెండా రెపరెపలాడడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.కావాలంటే దీనికి ఇంకా ఆకర్షణీయమైన 5 హెడ్‌లైన్లు కూడా తయారు చేసి ఇస్తాను.



## కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ సేవాదళ్ ఇన్‌చార్జీల నియామకం

హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరగనున్న కార్పొరేషన్ మరియు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతం కోసం వివిధ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఇన్‌చార్జీలను నియమించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడం, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ఇన్‌చార్జీలు తమకు కేటాయించిన పరిధిలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పనిచేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కోరారు. ఈ నియామకాలు రాబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని, ప్రజల సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొనే దిశగా కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియమితులైన ఇన్‌చార్జీలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీకి మరియు ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు.

# మాజీ మంత్రి వనమాతో కలిసి ఎంపీ వద్దిరాజు కొత్తగూడెం మొదటి డివిజన్‌లో ఎన్నికల ప్రచారం





కొత్తగూడెం: రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం పూర్తిగా నిలిచిపోయాయని, ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలు చేయకపోవడంతో కార్మికులు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో చేసిన తప్పుకు శిక్ష అనుభవిస్తున్నామన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోందని వ్యాఖ్యానించారు.

బుధవారం రాత్రి కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ బొల్లోరుగూడెంలో ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు 42% రిజర్వేషన్లు ఇస్తామని బీసీలను, రైతుబంధు రూ.15 వేల చొప్పున అందిస్తామని రైతులను, ఏటా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని యువతను మోసగించారని మండిపడ్డారు. పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో బీసీలకు బీఆర్ఎస్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి గౌరవించిందని తెలిపారు. పాల్వంచ విలీనం కాకముందు కొత్తగూడెం కార్పొరేషన్‌లో 28 ఏళ్లుగా ఎన్నికలు జరగలేదని గుర్తు చేశారు. చాలా కాలం తర్వాత ఎన్నికలు రావడంతో ప్రజలు సంతోషంగా, ఉత్సాహంగా ఉన్నారని, ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో మొదటి డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యచ్చర్ల లక్ష్మీదేవి, ఆమె భర్త మరియు బీఆర్ఎస్ నాయకుడు డిష్ నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు, యువత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, బీఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు.

# చారిత్రక కాకతీయ కట్టడాలను పరిరక్షించాలి

## – దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమాఖ్య సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్



వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 04 : దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమాఖ్య సభ్యులు సమాఖ్య సెక్రటరీ జనరల్ మొగిలిచెర్ల సుదర్శన్ నేతృత్వం లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలువేరు ప్రవీణ్ కుమార్, టెక్నికల్ అడ్వైసర్ , రిటైర్డ్ నీటిపారుదల ఇంజినీర్ దిడ్డి లక్ష్మీనారాయణ, లీగల్ అడ్వైసర్, హైకోర్టు న్యాయవాది యం. యశ్వంత్ కుమార్, జిల్లా అధ్యక్షులు అల్లాడి వీరభద్రయ్య, తెలంగాణ ఉద్యోగ సంఘం చీఫ్ అడ్వైసర్ పోగుల కుమార్ లు కేంద్ర పురావస్తు శాఖ (archeological survey of India) సీనియర్ కన్సర్వేటివ్ అసిస్టెంట్ అజిత్ కుమార్ కు చారిత్రక కాకతీయ కట్టడాల సంరక్షణ పై బుధవారం నాడు ఫిర్యాదు చేయడం జరిగింది . రెండురోజుల క్రితం పార్లమెంట్‌లో కేంద్రమంత్రి ప్రకటించిన విధంగా ఫోర్ట్ వరంగల్ తో పాటు దేశం లోని అనేక ప్రాచీన కట్టడాల సంరక్షణ AMASR Act 1958 , Ancient Monuments and Archeological Sites and Remains, Amendment and Validation Act 2010 రక్షణ లో ఉన్నాయని తెలంగాణ లోని కాకతీయుల పురాతన దేవాలయాలు, కోటలకు గత మూడు సంవత్సరాలలో 43 కోట్ల 45 లక్షలు ఖర్చు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ చట్టప్రకారం ఈ కట్టడాలన్నిటికి 100 మీటర్లనుండి నుండు 300 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేయకూడదు నిర్మాణలు చేస్తే అందుకు జైలు శిక్ష మరియు భారీ జరిమాన ఉంటుంది. ఎలాంటి అనుమతులు యన్. ఓ. సీ. లు కూడా ఉండవు. కానీ యస్.ఆర్. కె.కన్స్ట్రక్షన్ లిమిటెడ్ కంపెనీ వారు కట్టపై చేస్తున్న త్రవ్వకాలు, కాంక్రీట్ నిర్మాణాలు పెద్ద ఎత్తున చేస్తుందని వాటిపై చర్యలు తీసుకోవాలని సమాఖ్య తన ఫిర్యాదులో పేర్కొన్నది. గత మూడు సంవత్సరాలుగా శివనగర్,పెరుక వాడ, అండర్ బ్రిడ్జి ప్రాంతాలు వర్షాకాలం లో తీవ్ర ముంపుకు గురైతున్నాయని 2020 లో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ముంపుకు కారణాలుగా ఖమ్మం రోడ్ అగర్తల కుంట నుండి శివనగర్ మీదుగా అండర్ బ్రిడ్జి వరకు దాదాపు 90 ఫీట్ల వెడల్పుతో ఉన్నట్టి వరద కాలువ పూర్తిగా అక్రమ ణ లకు గురైన 123 పెద్ద పెద్ద అక్రమ నిర్మాణాలతో ఆక్రమించ బడిందని వాటిని తొలగిస్తామని, వరద ముంపుకు అక్రమణ లే కారణమే అని తేల్చారు,ఈ విషయం అన్ని ప్రముఖ పత్రికల్లో వచ్చిన అంశమే. అప్పుడే కార్పొరేషన్ పాలక మండలి అండర్ డ్రైనేజ్ అని కోట్ల రూపాయల ప్రజా ధనంతో ప్రాజెక్ట్ రూపకల్పన చేసి చివరికి చారిత్రక పురాతన ఖిలా వరంగల్ కోట కట్టను ధ్వంసం చేస్తూ నిర్మిస్తున్న కాలువ, అది అశాస్త్రీయం, అసంబద్ధం కోట్ల రూపాయల ముడుపుల ఆశతో ఉద్యోగులు కొందరు, పాలకమండలి బాధ్యులు చేసిన విధ్వంసం. అయినా ముంపు తప్పలేదు, సహజ సిద్ధమైన,శాస్త్రీయమైన కాలువ, కుంటలు, చెరువులు ఆక్రమించి ప్రజలను తప్పుదోవ పట్టించే నిర్మాణలివి అని సాంకేతిక, నీటి పారుదల అంశాల నిపుణులు మరియు స్థానిక పెద్ద మనుషుల ఘంటాపద అభిప్రాయం గా ఉందని సమాఖ్య గత ఆరు మాసాలుగా చేసిన అభిప్రాయ సేకరణ తేల్చిందని అన్నారు. రిటైర్డ్ నీటిపారుదల నైపుణ్య ఇంజినీర్ లక్ష్మీనారాయణ. ఈ అంశాన్ని నగర కమీషనర్, సూపరింటెండెంట్ ఆర్కియాలాజిస్ట్ , హైదరాబాద్ గారికి, డైరెక్టర్ జెనరల్ , ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ గారికి కి ఫిర్యాదులు పంపినామని, తదుపరి ప్రజా ప్రయోజనాల వాజ్యంతో కోర్టును ఆశ్రయిస్తామని, కాబట్టి వెంటనే శివనగర్ పాత కాలువను , కుంటలను పునరుద్ధరించాలని, రాజకీయ ఒత్తిళ్లకు ప్రత్యామ్నంగా హైదరాబాద్ తరహాలో "హైడ్రా" ఏర్పాటు చెయ్యాలని, కార్పొరేషన్ కమీషనర్ కీ, ఖిలా వరంగల్ మట్టి కోట విధ్వంసాని ఆపి కట్టను పునరుద్ధరించి కోట అస్తిత్వాన్ని కాపాడాలని ఈ మొగిలిచర్ల సుదర్శన్ కోరారు.



## ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### ప్రాంతీయ క్రీడా పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

కరీంనగర్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే):జిల్లా యంత్రాంగం సమకూరుస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఇక్కడ విద్యార్థుల జిమ్నాస్టిక్స్ సాధనను,పాఠశాలలో వసతులను,సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చామని,విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. విద్యార్థుల రోజువారి ప్రాక్టీస్, ఆహార మెనూ తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

### డివిజన్ల అంతర్గత సమస్యలను పరిష్కరిస్తాం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్,ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే): ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాల్సిందిగా అభివృద్ధికి సహకరించాల్సిందిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.63 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కర్రె పావని పావనికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా డివిజన్ లో అభివృద్ధి కుంటుపడ్డదని కర్రె పావనిని గెలిపించి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని ఈ డివిజన్ అభివృద్ధికి తాను కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ఆకారపు భాస్కర్ రెడ్డి,అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభాస్థలిని పరిశీలించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే): మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో జరుగబోయే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,వరంగల్ పడమర శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి చొప్పదండి శాసనసభ్యులు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా మేడిపల్లి సత్యం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం,ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,జిల్లా మరియు మండల నాయకులు,అధికారులు పాల్గొన్నారు.




## దళిత సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

### ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన.

కరీంనగర్,ఫిబ్రవరి 04(వాయిస్ టుడే): దళిత జాతి సంక్షేమం బీజేపీ తోనే సాధ్యమవుతుందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్బంగా కిసాన్ నగర్ పరిధిలోని దళిత సెగ్మెంట్ లైన 27,29,30 డివిజన్ లఅభ్యర్థులు అంబాల నవ్యశ్రీ, సోమిడి వేణు ప్రసాద్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా 30 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి నక్క సరిత సుభాషిణితో కార్యాలయంలో మాట్లాడారు.బీజేపీ సారథ్యంలోని ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ద్వారా దళిత వర్గానికి జరుగుతున్న లబ్దిని వివరించాలని సూచించారు.రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పొందుతున్న వారిలో దళిత వర్గాలే ఎక్కువగా లబ్ది పొందుతున్నారనే విషయాన్ని ప్రచారం చేయాలని తెలిపారు. కరీంనగర్ ఎంపీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా కార్పొరేషన్ మంజూరైన నిధుల గురించి తెలిపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు.స్థానిక కార్యకర్తలు, ఎన్నికల సన్నాహక కమిటీ సభ్యులతో ఆమె సమావేశమయ్యారు.

# టికెట్లు రాలేనివారు నిరాశ చెందకుండా పార్టీ గెలుపుకోసం కృషి చేయండి

## ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




కరీంనగర్,ఫిబ్రవరి 04(వాయిస్ టుడే): డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ అధ్యక్షతన కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూర్ ఎమ్మెల్యే పిసిసి ఎస్సిసి సెల్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ వ్యలిచాల రాజేందర్ రావు,ఎంఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,మాజీ హౌస్ పెయిడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో ఎవరి ప్రమేయం లేదు,ఎవరి వద్ద మీరు పైరవీలు చేయలేదు ఎవరికి డబ్బులు ఇవ్వలేదు అయినా కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవారికి పార్టీ టికెట్లు కేటాయించాము. ప్రజలకు మనోభావాలకు తగ్గట్లుగా అభ్యర్థులు ఎంపిక చేయడం జరిగింది.కరీంనగర్ కార్పొరేషన్ విజయం ఈ రాష్ట్రానికి మరియు ప్రభుత్వానికి పార్టీకి గొప్ప గుర్తింపు తీసుకువచ్చే విజయం. నాణ్యత గల నాయకులను ఈ రాష్ట్రానికి అందించిన జిల్లా కరీంనగర్ జిల్లా.దేశానికి వెన్నె తెచ్చిన పీవీ నరసింహారావు జువారి చొక్కా రావు ఇలాంటి ఎంతో మంది వి జిల్లా నుండి వచ్చినవారే .మనం కార్పొరేషన్ గెలుస్తున్నాం అనే మనో ధైర్యంతో అభ్యర్థులంతా తమ గెలుపు కోసం కృషి చేయండి .అన్ని పార్టీలకంటే ప్రచారంలో మీరు ముందు ఉండాలి. 66 డివిజన్లకు సంబంధించి 340కు పైగా దరఖాస్తు వచ్చినప్పటికీ 66 మందికి టికెట్లు కేటాయించడం జరిగింది.టికెట్లు ఆశించిన వారు చాలా మంది ఉన్నారు.అందులోను సమర్థులైన వారికి తప్పకుండా పార్టీ న్యాయం చేస్తుంది.జిల్లా పరిషత్,సుడా, సింగిల్ విండో, గ్రంథాలయం ఇతర నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తులకు తప్పకుండా అవకాశాలు ఇస్తాము అన్నారు.ఎవరూ నిరాశ చెందకూడదు అని హితవు పలికారు.



## అవగాహనతో క్యాన్సర్‌ను అరికట్టవచ్చు

### కోడిమాల శ్రీనివాసరావు ఫౌండర్, యూత్ ఫర్ సొసైటీ

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 04 : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్ కోడిమాల శ్రీనివాసరావు హాజరై నారు. కార్యక్రమం లో అయన మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో మనం తినే ఆహారము వాతావరణ, మార్పులతో వివిధ రకాల క్యాన్సర్లు వస్తున్నాయని దీనిని ముందుగా డిటెక్ట్ చేసి మంచి ఆహార అలవాట్లు ,వ్యాయామం మరియు క్యాన్సర్ పై అవగాహన తో అరికట్టవచ్చు అని అన్నారు. ఇప్పుడు ఎన్నో రకాల టెస్టింగ్స్ మరియు ట్రీట్మెంట్ అందుబాటులో ఉన్నాయని కావున ఎవరు భయపడకుండా ధైర్యంగా, కుటుంబ సభ్యులు మిత్రులు ప్రతి ఒక్కరూ సహకారాలు అందిస్తే తప్పకుండా క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చు దీనికి ఎంతోమంది సినిమా యాక్టర్లు, సెలబ్రిటీసు ఉదాహరణలుగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు స్వప్న ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటరీ దేవి శ్రీ ప్రసాద్, రోహిత్, రాజేష్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయలు

### భాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి వేడుకోలు..



కాజీపేట, వాయిస్ టుడే: తాటి చెట్టు పై నుండి జారిపడి గీత కార్మికుడి రెండు కాళ్ళు విరిగిన ఘటన కాజీపేట మండలం అమ్మవారిపేట లో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భట్టుపల్లి కి చెందిన పూజారి రవి(52) కొన్నేళ్లుగా గీతాకార్మిడుగా వృత్తి నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ తరుణంలో ఎప్పటిలాగే బుధవారం ఉదయం అమ్మవారిపేటలో తాటిచెట్టు ఎక్కి కల్లు గిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారిపడి తీవ్రగాయాల పాలయ్యాడు. ఈ ప్రమాదంలో రవి కి కాళ్ళు రెండు చోట్ల విరిగి ఎముకలు బయటకు రాగా ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే కుటుంబసభ్యులకు తెలియజేయగా వారు అతనిని హన్మకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన పూజారి రవి రెండు కాళ్ళు పూర్తిగా విరగడంతో భవిష్యత్తులో ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని..వెంటనే రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని గౌడ సంఘం మరియు కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గీత కార్మికులకు భద్రతా చర్యలు,రక్షణ పరికరాలు కల్పించాలని పలువురు గీత కార్మికులు,స్థానికులు అధికారులను కోరుతున్నారు.



## సామాజిక సమానత్వంతోనే అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే):సామాజిక సమానత్వం ద్వారానే అన్ని వర్గాలు, తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భగత్ నగర్ లోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం,సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్లాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉపాధి అవకాశాలతో ఆర్థిక సాధికారత సాధించాలని తెలిపారు.జిల్లా రెవిన్యూ అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల కోసం అమర్చిన గీజర్,పలు సౌకర్యాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.



## 57వ డివిజన్‌లో సిపిఐ ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు

### కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థినీ గెలిపించి డివిజన్ అభివృద్ధికి తోడ్పాటు అందించండి

కరీంనగర్,ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే):57వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఓటర్లకు పిలుపునిచ్చారు. 57 వ డివిజన్ లో సిపిఐ అభ్యర్థిని ఏర్పాటు ఎన్నికల కార్యాలయాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు.ఎన్నికల ప్రచారాన్ని ఎల్. ఐ.సి. కార్యాలయం చౌరస్తాలో ప్రారంభించి దోభివాడ,గణేష్ నగర్ ప్రాంతాలలో ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు వల్లనే నగరం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో కరీంనగర్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. 57వ డివిజన్ ను పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి కేటాయించామని కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిపించే బాధ్యత కాంగ్రెస్,సిపిఐ శ్రేణులపై ఉందని అన్నారు.డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండే లతశ్రీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజేందర్ రావు డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, న్యాలపట్ల రాజు,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి పైడిపెల్లి రాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,మచ్చ రమేష్,నాయకులు గామినేని సత్యం,కూన రవి,నునావత్ శ్రీనివాస్, అంబరీష్ అంబ్రీష్ విష్ణు, వినయ్ పాల్గొన్నారు.




## మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

### తిరుపతి ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేయించిన మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

కరీంనగర్,ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల పైన ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నిస్తుంటే కిడ్నాప్ చేయించడాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల పైన ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను బౌన్సర్లను పెట్టి కిడ్నాప్ చేయించడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల దగ్గర నుండి దాదాపు 26 కోట్ల రూపాయలను అక్రమంగా వసూలు చేసిన పరిస్థితి ఉంది. ఫీజుల దోపిడీ చేస్తున్న మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి.యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల పైన ప్రశ్నిస్తున్న విద్యార్థులను బెదిరించడం దేనికి సంకేతం అని అన్నారు. తక్షణమే విద్యార్థుల నుండి వసూలు చేసిన డబ్బులను తిరిగి విద్యార్థులకు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా విద్యార్థి సంఘాలకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల మోహన్ బాబు ఇల్లు ముట్టడి చేస్తాము అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్,జిల్లా సహాయ కార్యదర్శులు గట్టు ఆకాష్ భోగేశ్వర్ జిల్లా కమిటీ నాయకులు రత్నం సురేష్ ,సందేశ్ , రాకేష్ ,అక్షయ్, నాయకులు శ్రీశైలం వరుణ్ విష్ణు వర్ధన్, నాగేష్ పాల్గొన్నారు.

## ఫ్యానుకు ఉరివేసుకొని మహిళా మృతి



బోయినపల్లి ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి గ్రామానికి చెందిన దొంతరవేణి నర్మదా భర్త నరేష్ వయసు 28 సంవత్సరాలు కులం ముదిరాజ్ అను ఆమెకు ఐదు సంవత్సరాల క్రితం జగ్గరావుపల్లి గ్రామానికి చెందిన దొంతర వేణి నరేష్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పెళ్లి జరిగిన ఒక సంవత్సరం తర్వాత నుండి అదనపు కట్నంగా రూ.2 లక్షలు తీసుకురావాలంటూ నిందితుడు మృతురాలిని మానసికంగా శారీరకంగా వేధించగా పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకొని తన భార్య పిల్లలను బాగా చూసుకుంటానని ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం ఉపాధి కొరకు బయట దేశానికి వెళ్తానంటే తన మామ ఉరుమడ్ల రాజయ్య ఖర్చు పెట్టి దొంతర వేణి నరేష్ ని దుబాయ్ కి పంపినాడు. అక్కడికి వెళ్లిన తర్వాత కూడా నరేష్ తన భార్య అయిన నర్మదను డబ్బులు పంపమని ఫోన్ ద్వారా వేధింపులు కొనసాగడంతో, తీవ్ర మానసిక వేదనకు గురైన నర్మద మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 3.00 గంటల మధ్య బోయినపల్లి గ్రామంలో తన తల్లిదండ్రుల ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తండ్రి ఊరుమడ్ల రాజయ్య ఫిర్యాదు మేరకు దొంతరవేణి నరేష్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

# నిర్మల్ జిల్లా రాజకీయ పురపోరులో స్థిరాస్తి రియల్ ఎస్టేట్ వ్యాపారుల పాత్ర కీలకం

### పూరపోరులో చైర్మన్ పదవుల పై దృష్టి



నిర్మల్ జిల్లా ప్రతినిధి(వాయిస్ టుడే) ఫిబ్రవరి 4 : పురపాలిక ఎన్నికలు సమీపించిన వేళ జిల్లాలో రాజ కీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకే కాకుండా స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారుల పాత్ర మరింత కీలకంగా మారుతుందని తెలుస్తోంది. నిర్మల్ ఖానాపూర్ భైంసా పురపాలికల్లో మొత్తం 80 వార్డులు ఉండగా, నిర్మల్ లోని 42 వార్డుల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది నేరుగా బరిలోకి దిగడం, మరియు అనుచరులను రంగంలోకి దింపడం ద్వారా ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.

రియల్ ఎస్టేట్ వ్యాపారులు చైర్మన్ పదవులపై కన్ను : ఎన్నికల్లో నేరుగా పోటీ చేసి గెలవకపోయినా, రిజర్వేషన్ విధానం ప్రకారం చైర్మన్ పదవులు దక్కించుకోవచ్చన్న లెక్కలతో చాలామ మంది వ్యాపారులు ముందడుగు వేస్తున్నారు. వార్డుల ఫలితాల ఆధారంగా బలమైన కౌన్సిలర్ల మద్దతు సాధిస్తే, తర్వాత చైర్మన్ ఎన్నికలో కీలక పాత్ర పోషించవచ్చున్నది వారి వ్యూహం. అందుకే ఇప్పటి నుంచే అన్ని విధాలా సిద్ధమవుతూ రాజకీయ సమీకరణాలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.

తన వ్యూహాన్ని పోటీ చేయనున్న వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి, స్థానిక సమస్యలపై చర్చించారు. ఓటు బ్యాంకు ఉన్న నాయకు లను గుర్తించి వారికి తాయిలాలు ముట్ట జెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఇదే పట్టణంలో ప్రధాన పార్టీ అభ్యర్థికి దీటుగా మరో పార్టీ నుంచి స్థిరాస్తి వ్యాపారులు బరిలోకి ఉన్నట్టు సమాచారం. దీంతో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. నిర్మల్ పురపాలక పోరు లో ఖర్చుల భారం పట్టణంలో కొన్ని వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులను స్థిరాస్తి వ్యాపారులు భరిస్తున్నారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ప్రచారం, సభలు, వాహనాలు, కార్యకర్తల నిర్వహణ వంటి అంశాలకు భారీగా ఖర్చు అవుతుండటంతో అభ్యర్థులు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. దీని ద్వారా వ్యాపారులు భవిష్యత్తులో పురపాలిక నిర్ణయాల్లో తమ మాట చెల్లుబాటు అయ్యేలా చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిర్మల్ ఖానాపూరభైంసా పురపాలిక. లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కొన్నిచోట్ల వ్యాపారులు స్వయంగా పోటీ చేస్తుండగా, మరికొన్నిచోట్ల అనుచరులను బరిలోకి దింపుతున్నారు. స్థానిక రాజకీయ నాయకులతో పొత్తులు పెట్టుకుని, గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ పరిణామాలు పురపాలిక రాజకీయాల పై. ప్రభావం ఎంత చూపుతోందో చూడాలి. బలమైన అనుసంధానం నిర్మల్ జిల్లా.పురపాలక పోరు లో ఉన్న అనుసంధానం స్థిరాస్తి వ్యాపారుల రాజకీయ ఆసక్తికి ప్రధాన కారణంగా మారింది.

నిర్మల్ పరిసరాల్లో ప్రాంతంలో ఎకరం భూమి ఈ పురపాలికల సమీపంలోని భూములు రూ.50 లక్షల నుంచి రూ.కోటి కి పైనా ఉన్నాయి. ఈ ధరల తేడానే పెట్టుబడిదారులను ఇక్కడికి ఆకర్షిస్తోంది. వ్యాపారులు స్థానికులతో కలిసి భూములు కొనుగోలు చేసి, వెంచర్లు అభివృద్ధి చేసి భారీ లాభాలు పొందుతున్నారు. పురాపోరులో అనుచరుల గెలుపే లక్ష్యం: కొందరు స్థిరాస్తి వ్యాపారులు నేరుగా ఎన్నికల్లో పోటీ చేయకుండా, వెనకుండి తంతు నడుపుతున్నారు. తమకు నమ్మకమైన అనుచరులను బరిలోకి దింపి, అవసరమైన ఆర్థిక వనరులను సమకూరుస్తున్నారు. అనుచరులు గెలిచిన తర్వాత కీలక సందర్భాల్లో చైర్మన్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి, భవిష్యత్తులో పురపాలిక ద్వారా లాభాలు పొందాలన్నది వారి ఆలోచన. జిల్లా పురపాలిక రాజకీయాలపై వ్యాపార ముద్ర మొత్తంగా చూస్తే, నిర్మల్ జిల్లా పురపాలిక ఎన్నికల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం ఈసారి మరింత పెరిగింది. రాజకీయాలు, వ్యాపారం ఒకదానితో ఒకటి ముడిపడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా, భవిష్యత్తులో పురపాలికల పాలనపై స్థిరాస్తి రంగం ఎంత ప్రభావం చూపుతుందన్నది మాత్రం ఆసక్తికరంగా మారింది.



## బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న అధికారులు,ప్రజాప్రతినిధులు

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమనియోజకవర్గానికి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓటర్లకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఓటర్ల జాబితా ఆధారంగా పోలింగ్ కేంద్రాల వారిగా బిఎల్వోలతో బూత్ లెవెల్ ఏజెంట్లు కలిసి ఇంటింటికి వెళ్లి నూతన ఓటర్ల జాబితాను పరిశీలించాలని మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరించిన కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ తెలియజేశారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు,మరణించిన ఓటర్లు,ఒక వ్యక్తికి ఒకటికి మించి మరొక ఓటు ఉన్నవారిని గుర్తించి ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) ప్రక్రియకు బూత్ లెవెల్ ఏజెంట్లు సహకరించాలన్నారు. నూతన ఓటర్ల నమోదు,విదేశాలలో ఉన్న వారికి ఓటు హక్కు కల్పించే విధానం తదితర అంశాలను ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ మరియు కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి,రాజు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇ.వి.శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు,దేవరకొండ విజయలక్ష్మి సురేందర్,మానస రాంప్రసాద్,బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ పై గులాబీజెండా పక్కా..

### బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వర్ధన్నపేట మున్సిపాలిటీ పై గులాబీజెండా పక్కాగా ఎగురవేస్తామని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 9వ వార్డు సభ్యురాలు సింగరబోయిన రమా రాజశేఖర్,10 వ వార్డు సభ్యురాలు తుమ్మల అరుణ శ్రీధర్,11వ వార్డు సభ్యులు సిలువేరు కుమారస్వామి లకు ఓటు వేయాలని కోరుతూ అరూరి రమేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ పోటీల పతాక విజేత హనీత్ నాగ్

### గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం



కృష్ణాజిల్లా:గన్నవరం: ఢిల్లీలో ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 3 వ తేదీ వరకు జవహర్ లాల్ నెహ్రూ క్రీడాప్రాంగణంలో నిర్వహించిన రెండవ షూటింగ్ బాల్ ప్రపంచ కప్ పోటీలలో రజత పతకం సాధించిన విజయవాడ వాసి హనీత్ నాగ్ కి బుధవారం గన్నవరం విమానాశ్రయంలో గన్నవరం వీఆర్ఓ రాకీబ్, పెద్దలు చైతన్య, సుధీర్, దావీదు,రెమల్లి రాజేష్ , సి.హెచ్.వెంకటేశ్వరావు,సాయి బాబు, పాపట్ల రవి , సీనియర్ క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనీత్ మీడియాతో మాట్లాతూ తాను గత 8 సంవత్సరాలనుండి నుండి షూటింగ్ బాల్ క్రీడను శిక్షకులు విజయ్ గోగులమూడి వద్ద శిక్షణ పొడుతూ శిక్షణ మాత్రమే కాకుండా పోటీలలో ఆర్థికంగా, మనో ధైర్యంగా అన్ని అన్నివిధాలా సహకరించరన అన్నారు. అనంతరం హనీత్ కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, సంఘం సభ్యులకి, క్రీడాకారులకు, మీడియా వారికీ , పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మోర్ల చంద్రశేఖర్ జయంతి వేడుకలు



కృష్ణా జిల్లా/గన్నవరం: మండలంలోని అజ్జంపూడి గ్రామంలో ఉన్న మెర్ల రామమ్మ మెమోరియల్ మెంటలీ చాలెంజెడ్ ఆశ్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మెర్ల చంద్రశేఖర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం ఎంపీపీ అనగాని రవి జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలోని మానసిక దివ్యాంగులకు, పేదలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ...ఈ ప్రాంత ప్రజల అభ్యున్నతికి మెర్ల చంద్రశేఖర్ అనేక సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. ముఖ్యంగా అజ్జంపూడిలో మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటుచేసి మానసిక దివ్యాంగులకు ఉచితంగా భోజనం, వసతి, వైద్యం అందించారని చెప్పారు. కోవిడ్ సమయంలో బాటసారులకు, పేదలకు భోజనం పంపిణీ చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మంచితనం, సేవ భావం కలిగిన ఆయన భౌతికంగా దూరమైన ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. చంద్రశేఖర బాటలోనే ఆయన కుమారుడు వంశీ మానసిక వికాస కేంద్రాన్ని నడపడంతో పాటు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుండడం అభినందనీయమన్నారు. గన్నవరం ఎంపీటీసీ సభ్యులు త్రిపురనేని బాబీ, వైఎస్సార్ సీపీ గన్నవరం పట్టణ అధ్యక్షులు మోదుగుమూడి వెంకటేశ్వరరావు, వికాస కేంద్రం మేనేజర్ విజయ్ కుమార్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## తరగతి గది నుంచి బయట ప్రపంచాన్ని చూడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 4: తరగతి గదిలో పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, బయట ప్రపంచంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలు ఆలోచించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకమని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న "ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" బూట్ క్యాంప్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపేలా ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అలాంటి ప్రాజెక్టులను ఉత్పత్తుల రూపంలోకి తీసుకువచ్చే దిశగా విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ బూట్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ బూట్ క్యాంప్ ద్వారా ఉపాధ్యాయులు పొందిన జ్ఞానం, అనుభవాలను తరగతి గదిలో విద్యార్థులకు అందించి, వారి సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు రూపొందించిన నవకల్పనలను ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంలో వాద్వానీ ఫౌండేషన్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, పీఎం శ్రీ పాఠశాలలు భాగస్వాములుగా వ్యవహరించి విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నుండి విభం వ్యాస్, వాద్వానీ ఫౌండేషన్ నుండి శ్యామ్, డాక్టర్ హెచ్. శ్రీనివాస్ వరప్రసాద్, అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉండే సిపిఎంను గెలిపించండి

## మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి

## చింతలపూడి శ్రావణి గెలుపు కోసం విస్తృతంగా ఇంటింటి ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 4: నిరంతరం ప్రజలకు అండగా ఉండే సిపిఎం పార్టీని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు, బుధవారం నాడు 21 వ వార్డులో కాంగ్రెస్ బలపరచిన సిపిఎం పార్టీ అభ్యర్థిని చింతలపూడి శ్రావణి గెలుపును కాంక్షిస్తూ సుందరయ్య నగర్ లో ఇంటింటి ప్రచారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు, ఈ ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ తరఫున అమరజీవి కాసాని అయిలయ్య ఉద్యమ సహచరులు చింతలపూడి సత్యం, రామారావు కుటుంబం నుంచి విద్యావంతురాలైన చింతలపూడి శ్రావణి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీలో ఉందన్నారు , సుజాతనగర్ ఉమ్మడి పంచాయితీలో 37 సంవత్సరాలు నీతి, నిజాయితీగా సుపరిపాలన అందించిన చరిత్ర సిపిఎం పార్టీకుందన్నారు, కొత్తగూడెం కార్పొరేషన్ మొదటి ఎన్నికల్లో సిపిఎం పార్టీని గెలిపించి పాలకవర్గంలో ప్రజల తరఫున పోరాడే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు, ఈ ప్రచారంలో అభ్యర్థిని చింతలపూడి శ్రావణి,సిపిఎం యాసా నరేష్మండల కార్యదర్శి వీర్ల రమేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు నర్రా శివరామకృష్ణ కాట్రాల తిరుపతిరావు నల్లగొపు పుల్లయ్య ఉడుగుల శ్రీకాంత్ చింతలపూడి కృష్ణ సిరిగిరి మురళి బాలు భద్రమ్మ ఉగ్గం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో బాలుడు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 4 : నిర్మల్ లోని సోఫినార్కు చెందిన పదహారేళ్ళ బాలుడు 9వ తరగతి మధ్యలోనే చదువు మానేసి మేస్త్రి నిర్మాణ పనులకు వెళ్తుండగా ఆపరేషన్ స్మైల్ బృందం గుర్తించి బాలుని పని నుంచి రక్షించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలలో చేర్పించారు కార్మికులను పనుల్లో పెట్టుకుంటే తగు చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# నిర్మల్ మున్సిపల్ ఎన్నికలు నేటి నుంచి హోరెత్తు నున్న ప్రచారం




నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం బుధవారం నుండి ముమ్మరం కానుంది నామినేషన్ల ఉపసర్న గడువు ముగియడంతో అభ్యర్థులు ఖరారు పూర్తయింది పార్టీ గుర్తులు స్వతంత్రులకు కేటాయించిన గుర్తులతో ప్రచార రంగంలోకి దిగారు ప్రచారానికి కేవలం ఆరు రోజులు సమయం ఉండడంతో అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఓటర్లను ప్రశంసం చేసుకుని పనులు పడ్డారు దీంతో పట్టణంలో ఎన్నికల సందడి ఒక్కసారిగా హోరెత్తుతుంది

# 15వ వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తా..

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో అభివృద్ధి పనులు చేస్తా

## 15వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల చిట్టిబాబు



సంగారెడ్డి (వాయిస్ టుడే ): జోగిపేట మున్సిపల్ పట్టణంలోని 15వ వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఇంటింటికి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పాటు ప్రజలకు సేవకునిగా పని చేసేందుకు 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. 15వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా వారికి అండగా ఉంటానన్నారు. వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రాణాలిక చేస్తున్నానని, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ కెమెరాలు, పచ్చదనం పరిశుభ్రత, సీసీ రోడ్లు వంటి పనులు చేపడతానన్నారు. వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో అభివృద్ధికి సరిపడే నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపడతానన్నారు. కౌన్సిలర్ గా గెలిచిన నెల రోజుల్లోనే చెప్పటాల్సిన పనులకు మంత్రితో శంకుస్థాపన చేయిస్తానన్నారు.

# నక్క మంజుల నాగరాజు గౌడ్‌కి మద్దతుగా జిల్లా బిఆర్ఎస్ నాయకులు వీరేశం గౌడ్ ప్రచారం



సంగారెడ్డి (వాయిస్ టుడే): కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని సాగతించాలి సంగారెడ్డి మున్సిపాలిటీ 27 వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నక్క మంజుల నాగరాజ్ గౌడ్ గారికి మద్దతుగా సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ నాయకులు వీరేశం గౌడ్ మరికొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు వీరేశం గౌడ్ మాట్లాడుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో 27 వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 4( నిర్మల్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు సాగర్ కన్వెన్షన్ హాల్ సమీపంలో ఎన్ఎస్పి బృందాలు వాహనాలను తనిఖీ చేశాయి అక్రమ మద్యం నగదు తరలింపు పై ప్రత్యేక నీకు ఉంచినట్లు అధికారి గోవర్ధన్ తెలిపారు ఓట్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీసులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# అరుగోలను హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

కృష్ణా జిల్లా-గన్నవరం: బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో 58.5 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ,అంతర్గత రోడ్డు,కంప్యూటర్ క్లాస్ రూమ్, మూడు తరగతి గదులను ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా, రోడ్డు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎంటి కృష్ణ బాబు,గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు,జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్,అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, అనంతరం హైస్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్నారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపుతా

## నర్సాపూర్ మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చిష్ యాదవ్



టుడే నర్సాపూర్: 13వ వార్డు నర్సాపూర్ మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా బుచ్చేష్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ 11 తారీఖు జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఆదరించాలని 13వ వార్డు ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయనతెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు మున్సిపల్ ఎన్నికల్లో తమకు అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలకు ఆయనవిజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారం, ఆశీర్వాదంతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బుచ్చిష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అక్క చెల్లెలు అన్నదమ్ములు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనాన్ని అందించాలి : కలెక్టర్ చంద్రశేఖర్



మిర్యాలగూడ ఫిబ్రవరి 4(వాయిస్ టుడే) : హాస్టల్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, నిరంతరం అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లను ఆదేశించారు. బుధవారం అయన మిర్యాలగూడ పట్టణంలోని బాలికల సంక్షేమ హాస్టల్ (ఏ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ గదులు, స్టోర్, కిచెన్, విద్యార్థులకు అందించే భోజనం, బియ్యం, ఇతర వంట సామాగ్రిని తనిఖీ చేశారు. మెనూ, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖా ముఖి మాట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు అంతేకాక స్వీయ రక్షణ పై సూచనలు చేశారు. హాస్టల్లో టీఎస్ఈ ఐడబ్ల్యుసి నిధులద్వారా హాస్టల్ లో మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థినిలకు నిర్వహించాలని ఆదేశించారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలి

## మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 4: మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఇందులో భాగంగానే జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 08 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,04 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్,ఇల్లందు,అశ్వారావుపేట మున్సిపాలిటీలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 101 పోలింగ్ స్థానాలలోని 288 పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఇందులో సాధారణ పోలింగ్ కేంద్రాలు 148, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు 125 మరియు 15 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీల వారీగా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల పోటీలో నిలుచున్న అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు పొందిన తర్వాతనే తమ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. అనుమతులు లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం అట్టి అభ్యర్థులపై కేసుల నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లను ప్రలోభపరిచే విధంగా ఎవరైనా నగదు,మద్యం,ఇతరత్రా సామాగ్రిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, 1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి,పాల్వంచ సీఐ సతీష్,ఇల్లందు సీఐ సురేష్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



# పాల్దా సర్పంచ్, ఉప సర్పంచులు ఖానాపూర్ BRS నాయకులు రూరల్ ఎమ్మెల్యే Dr. భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు

నిజామాబాదు నగరంలోని గుపాన్ పల్లి బైపాస్ రోడ్డులోగల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాదు మండలం పాల్దా గ్రామ సర్పంచ్ మున్నూరు ప్రభాకర్ ఉప సర్పంచ్ మల్లారం రమేష్ లు రూరల్ ఎమ్మెల్యే ఐతీ. భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఖానాపూర్ గ్రామ దీ=ా నాయకులు మోహన్ కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీ లో చేరారు. రూరల్ ఎమ్మెల్యే ఐ=. భూపతిరెడ్డి మాట్లాడుతూ పాల్దా గ్రామం అంటేనే వ్యవసాయం రాజకీయం. గత పాలకుల చేతిలో పాల్దా గ్రామం, ఖానాపూర్ డివిజన్ లు పాలనకు దూరమైపోయాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజపాలనకు ఆకార్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వారి పేరు పైనే ఇచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరూలుగా చెయ్యాలని సంకల్పంతో వున్నారు. 11న జరగబోయే సాధారణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో కాంగ్రెస్ ని భారీ మెజారిటీ తో గెలిపియ్యాలని అభివృద్ధి ఇంకా జరిగెల చూసుకోవాలని కోరారు. పాల్దా గ్రామంలో ఖానాపూర్ కాలూర్ డివిజన్ లో ఇక ఎన్నో అభివృద్ధి పనులు చేసేలా నేను ఎప్పుడు సిద్ధంగా ఉంటా అని నేను మీకు ఎల్లప్పుడూ మంచి చెడులో తోడు ఉంటా అని చెప్పరు. ఈ కార్యక్రమం లో ౹ాజజ డెలిగేటు శేఖర్ గౌడ్, ౘాపీజ డైరెక్టర్ లు రాజలింగం, భాగరెడ్డి, నిజామాబాదు రూరల్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు తీర్మాన్పల్లి సర్పంచ్ కౌలాస్ మోహన్,కొండూర్ సర్పంచ్ సంతోష్,కాలూర్ ఖానాపూర్ డివిజన్ అభ్యర్థి అగ్గు భోజన్న,కాంగ్రెస్ నాయకులు జనార్ధన్, రమేష్, పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడా పోటీలు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 4: ముధోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం కప్ (సీఎం కప్ ) క్రీడా పోటీల గెలుపొందిన క్రీడాకారులకు ముధోల్ మండల కేంద్రంలోని టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ /జేసీ/బాయ్స్ క్రీడా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఎమ్మెల్యే మెడల్స్, షీల్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. యువత క్రీడల వైపు ఆసక్తి చూపితే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు. అనంతరం సంత్ శ్రీ రోహిదాస్ మహారాజ్ జయంతి వేడుకల్లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రోహిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.



## హుస్నాబాద్ మున్సిపల్ 7వ వార్డు బరిలో గౌరవేని మణెమ్మతిరుపతి

**బీజేపీ అభ్యర్థిగా ఇంటింటికి ప్రచారంతో దూసుకుపోతున్న గౌరవేని మణెమ్మతిరుపతి**

**7వ వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన**

హుస్నాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 5 : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది. ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా గౌరవేని మణెమ్మతిరుపతి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ రాజకీయాల్లో గౌరవేని మణెమ్మ తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో మణెమ్మకు మంచి పేరు ఆదరణ ఉండటముతో గెలుపు ఖాయమని వార్డు ప్రజలు తెలిపారు. చాలా సంవత్సరాల నుండి 7వ వార్డులో స్థానికురాలుగాఉండటం పట్టణ, వార్డు సమస్యలపై అవగాహన ఉండటం మరియు సమస్యలపై అవగాహన ఉందన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది. మణెమ్మకి అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు. వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వార్డులో ప్రధాన సమస్యలు అంగన్ వాడి కేంద్రం ఏర్పాటు చేయడం, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, మురికి కాలువలు వార్డులో ఏర్పాటు చేస్తానని, అవసరమైన ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిధులు తెచ్చి వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. గౌరవేని మణెమ్మను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.



## 19 వ వార్డులో గెలుపు దిశగా దూసుకుపోతున్న బండి పుష్ప

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బండి పుష్ప పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి బండి పుష్ప మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమములో పనిచేశానని ఎన్నో నిర్భందాలు కేసులు ఎదుర్కొన్నామన్నారు. 16 సంవత్సరాల తర్వాత నాకు 19 వార్డులో పోటీ చేసే అవకాశం వచ్చిందని నేను వాడు స్థానికరాలు వాటితో ప్రతి ఒక్కరితో పరిచయం ఉండడం వాటి సమస్యలపై అవగాహన ఉందన్నారు. గతంలో టిఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ గా బొజ్జ హరీష్ ఎంతో పని చేశారని వార్డులు ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని ప్రధాన సమస్య మురికి కాలువలు నిర్మించడం స్ట్రీట్ లైట్లు సందేశం లాంటి సమస్యలపై చర్యలు తీసుకోవడంతొ పాటు వార్డులో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పాలన రెండేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. బుధవారం రోజున 19వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ తరఫున వార్డు అభ్యర్థిగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.




## ప్రారంభమైన పురపాలక ఎన్నికల ప్రలోభాలు?

**- విందులు హామీలతో యువతను ఆకట్టుకునే ప్రయత్నం !**

రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో పురపాలక సంఘం ఎన్నికల ప్రచారాప్రలోభాల పర్వం ప్రారంభమైంది, రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభలకు గురిచేస్తు విందులు , క్రికెట్ కిట్లు తదితర హామీలతో యువతను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా హోరా హోరీగా బరిలో ఉన్న మూడు రాజకీయ పార్టీలు ప్రలోభాల పర్వంలో పోటీపడుతున్నాయి. కుల సంఘాలు మహిళ సంఘాలు ,యువజన సంఘాలకు హామీలు ఇస్తు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అన్న గీ ఒక్కసారి అవకాశం ఇచ్చి ఓటు వెయ్యే ప్లీజ్ అంటూ అభ్యర్థులు దీనంగా వేడుకుంటున్నారు ఎన్నికలు వస్తే కానీ కనబడని పలు పార్టీల అభ్యర్థుల పట్ల ఆయా కాలనీల ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేసినట్లు తెలిసింది, ప్రజలలో ఉంటూ పనిచేస్తూ వచ్చిన నాయకులకే ప్రజలు పట్టం కట్టే అవకాశం ఉంది అని పలు కాలనీలలో చర్చ జరుగుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి.

# ప్రచారంతో దూసుకుపోతున్న తోట సమ్మయ్య

## హుస్నాబాద్ మున్సిపల్11వ వార్డు బరిలో బీజేపీ అభ్యర్థిగా తోట సమ్మయ్య

**11వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన...**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 5 : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో సిద్దిపేట హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది. ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 11వార్డులో బీజేపీ అభ్యర్థిగా తోట సమ్మయ్య పోటీ చేస్తున్నారు. మున్సిపల్ రాజకీయాల్లో తోట సమ్మయ్య తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో తోట సమ్మయ్య కు మంచి పేరు ఆదరణ స్థానికుడై ఉండటముతో గెలుపు ఖాయమని వార్డు ప్రజలు తెలిపారు. చాలా సంవత్సరాల నుండి 11వ వార్డులో స్టానుకుడై ఉండటం పట్టణ, వార్డు సమస్యలపై అవగాహన ఉండటం మరియు సమస్యలపై అవగాహన ఉందన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది. తోట సమ్మయ్య కి అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు. వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వార్డులో ప్రధాన సమస్యలుసీసీ రోడ్లు,స్ట్రీట్ లైట్లు, మురికి కాలువలు వార్డులో ఏర్పాటు చేస్తానని, అవసరమైన ఏర్పాటు చేస్తామన్నారు. తోట సమ్మయ్య కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. గతంలో బీజేపీ కౌన్సిలర్ గా దొడ్డి శ్రీనివాస్ వార్డును ప్రత్యేకంగా నిధులు తెచ్చి బోర్లు ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

## సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకున్న గ్రామ ప్రజలు



మాడుగులపల్లి, ఫిబ్రవరి 04(వాయిస్ టుడే): మండలకేంద్రలోని గ్రామపంచాయతీ సమీపంలో నార్కట్‌పల్లి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను నిపుణ వైద్యులు పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు అందిస్తున్నారు. ప్రత్యేకంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించగా, పదిమందికంటే ఎక్కువ మంది ఉన్నట్లయితే ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి, తిరిగి ఇంటికి చేర్చే ఏర్పాట్లు కూడా హాస్పిటల్ వారు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## జడ్చర్ల లో బీజేపీకి రాజీనామా చేసిన బాల త్రిపుర సుందరి



మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) : జడ్చర్ల లో బీజేపీకి షాక్ . ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాల త్రిపుర సుందరి పార్టీ పదవికి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో . ఆ పార్టీ పరిస్థితి బాల త్రిపుర సుందరి రాజీనామాకు ప్రధాన కారణం బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనంలో తనకు అవమానం జరిగిందని జడ్చర్ల నియోజకవర్గం నుంచి ఒకే ఒక్క బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా తనను వేదిక పైకి పిలిచారు. ఇటీవల పార్టీలో చేరినప్పటికీ ఎలాంటి పదవులు లేని వారికి వేదికపై పిలవడంతో ఆమె తీవ్ర మనస్తాపం చెందినట్లు తెలిపారు. బాలా త్రిపుర సుందరి రాజీనామాతో జడ్చర్ల నియోజకవర్గంలో బీజేపీ మరింత బలహీన అయింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆందోళనలో పడ్డారు. బాల త్రిపుర సుందరి గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సమావేశం పార్టీలు మారుతున్నట్లు తాజా సమాచారం.



## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై వేములవాడ ఏఎస్పి సమీక్ష

వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను వేములవాడ ఏ ఎస్పి రుత్విక్ సాయి ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్‌లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ ప్రదేశాల్లో పరిశీలించారు. అనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయంలో శివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఎస్పి తో పాటు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఈఈ రాజేష్ , వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ , ఆలయానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఏ ఎస్ పి రుత్విక్ సాయి ఐపీఎస్ అధికారులకు సూచించారు.



## పీఎం శ్రీ విద్యాలయాలపై ఇంచార్జి కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : పీఎం శ్రీ కింద ఎంపికైన విద్యాలయాలపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎం శ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక కాగా, విజ్ఞాన విహార యాత్రలు, యోగా శిక్షణ తరగతులు, సైన్స్ ఫెయిర్ తదితర అంశాలపై ఆయా విద్యాలయాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం వాటిపై జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వాటిపై అధికారులకు పలు సూచనలు చేశారు.

## రైల్వే లైన్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను గడువులోగా పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్సలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, రైల్వే, ఫారెస్ట్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన యువనేత సిద్ధార్థ



మిర్యాలగూడ ఫిబ్రవరి 4(వాయిస్ టుడే) : మిర్యాలగూడ పట్టణంలోని 26వ వార్డు శాంతినగర్‌లో యువనేత సిద్ధార్థ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. వార్డ్ ప్రజలు, కార్యకర్తల కోలాహలం మధ్య రిబ్బన్ కట్ చేసి ఈ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ.. మన వార్డు అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడపకు చేరాలన్నా అది బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మన అభ్యర్థి నారబోయిన నాగరాజు ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కారు గుర్తుకు వేసే ప్రతి ఓటు మన వార్డు భవిష్యత్తుకు పునాది అని, వార్డులో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి. మన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించండి. యువత, మహిళలు అందరూ ఏకతాటిపై నిలబడి గులాబీ జెండాను రెపరెపలాడించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి, జొన్నలగడ్డ రంగారెడ్డి, కుందూరు వీరకోటి రెడ్డి, చిట్టిబాబు నాయక్, పాలుట్ల బాబయ్య, పందిరి వేణు, పట్టాభి, అమరారపు తిరుమలేష్ నకిరేకంటి రాబర్ట్, గడ్డం కృష్ణ, వినోద్ మహిళలు, యువత పాల్గొన్నారు.

## 8 వార్డ్ అభ్యర్థి బోన్ల పద్మ నరేష్ మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగా రావు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.ఫిబ్రవరి4: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని 8 వార్డ్ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగారావు,బోన్ల పద్మ నరేష్.. వారు మాట్లాడుతూ..... 8వార్డ్ లో మొట్టమొదటిసారిగా పోటీ చూస్తున్న అభ్యర్థికి మెట్పల్లిలో మొట్టమొదటి ప్రచారం బోన్ల పద్మ నరేష్ ఎనిమిదో అభ్యర్థిగా వారి వార్డ్ నుండి ప్రచారం చేస్తున్నాం. ఈ వార్డ్ కి సమస్యలు చాలా ఉన్నాయి.బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఏమి చేయలేదు కాబట్టి. అభివృద్ధి బాటలో కాంగ్రెస్ నడుస్తుంది.ఇప్పుడున్న అభ్యర్థిని గెలిపించుకొని మన వార్డులో అభివృద్ధి ప్రనులు చేసుకుందామని తెలిపారు. గతంలో బిజెపి కౌన్సిలర్ ఉన్నప్పుడు ఇటువంటి అభివృద్ధి జరగలేదు కాబట్టి.మనకు ఇండ్ల, రోడ్లు,పింఛన్లు,రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు ఫ్రీగా ఇచ్చాం.రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెటుపల్లి పట్టణంలో 400 ఇండ్లు మంజూరు చేసినం.కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది. ఎవరికి ఎక్కడ ఇల్లు అనుకుంటే అక్కడనే కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది. బోన్ల పద్మ నరేష్ ని ఆశీర్వదించి గెలిపించాలని కోరుకుంటున్నాను. అభివృద్ధి పాటులో మేము ప్రజలకు అందుబాటులో ఉంటాం. ఇంకా ఏ సమస్యలున్నా మా దృష్టికి తీసుకొస్తే చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జరపు శ్రీనివాస్,అబ్దుల్ ఆఫీజు,వేముల శ్రీనివాస్,చరణ్ సింగ్,చైతన్య,వార్డ్ ఇన్చార్జి,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

